www.prajavinikidi.com
RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా వినికిడి
తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
8978701613,7013016545

సంపుటి - 3 సంచిక -260 గురువారం 25 డిసెంబర్ 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు -8 వెల - 3/- 01
Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts



## కేసీఆర్‌కు మళ్లీ అధికారం కల్లే!

**కొడంగల్ సభలో కెసిఆర్‌పై ఘాటు విమర్శలు చేసిన రేవంత్**

**రాష్ట్రంలో బిఆర్ఎస్, కెసిఆర్ ఇక గత చరిత్రే**

**కేసీఆర్‌వి సోయిలేని మాటలు.. స్థాయిలేని విమర్శలు**

**వరుస ఓటములు ఎదురయినా సిగ్గురాలేదా**

**నన్నూ..నా కుటుంబాన్ని ఇబ్బంది పెట్టినా పట్టించుకోలే**

**కిందిస్థాయి నుంచి వచ్చి సిఎంగా అయ్యా**



మహబూబ్‌నగర్, **డిసెంబర్24ప్రజావినికిడి:** తాను రాజకీయాల్లో ఉన్నంతకాలం కేసీఆర్, ఆయన కుటుంబానికి అధికారం దక్కనివ్వనని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శపథం చేశారు. మంతరిగా, కేంద్రమంత్రిగా, సిఎంగా పదేళ్లు పనిచేసిన కెసిఆర్ నాలుగు మంచి మాటలు చెప్పకుండా తోలు తీస్తానంటూ చేసిన వ్యాఖ్యలపై మండిపడ్డారు. నీలాగా తిట్టుడు మొదలు పెడితే తట్టుకోలేవు కెసిఆర్ అంటూ హెచ్చరికలు చేశారు. మిగతా 2లో...

## మూడు కొత్త ఎయిర్‌లైన్స్‌కు గ్రీన్ సిగ్నల్



**ఇండిగో సంక్షోభం తర్వాత కేంద్రం కీలక నిర్ణయం:**

**శంఖ్ ఎయిర్, అల్ హింద్ ఎయిర్, ఫ్లైఎక్స్‌ప్రెస్‌కు ఎన్‌ఓసీలు జారీ**

**మరిన్ని సంస్థలను ప్రోత్సహిస్తున్నామని మంత్రి రామ్మోహన్ నాయుడు వెల్లడి**

**డిసెంబర్24ప్రజావినికిడి** దేశీయ విమానయాన రంగంలో సంచలనం సృష్టించిన ఇండిగో సంక్షోభం నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం కీలక చర్యలకు ఉపక్రమించింది. విమానయాన మార్కెట్లో పోటీని పెంచి, రెండు ప్రధాన సంస్థల ఆధిపత్యానికి అడ్డుకట్ట వేసే దిశగా మరో మూడు కొత్త ఎయిర్‌లైన్స్ ప్రవేశానికి మార్గం సుగమం చేసింది. మిగతా 2లో...

## బాహుబలి రాకెట్ ప్రయోగం విజయవంతం

**మరో మైలురాయిని అందుకున్న ఇస్రో**

**అమెరికా పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టామన్న ఇస్రో చైర్మన్**



తిరుపతి, **డిసెంబర్24ప్రజావినికిడి:** భారత అంతరిక్ష పరిశోధాన సంస్థ ఇస్రో మరో మైలురాయిని చేరింది. శ్రీహరి కోటలో బాహుబలి రాకెట్ ప్రయోగం విజయవంతం అయ్యింది. అమెరికాకు చెందిన భారీ కమ్యూనికేషన్ శాటిలైట్ బ్లూ బర్డ్ బ్లాక్-2ను ఈ రాకెట్ విజయవంతంగా నింగిలోకి తీసుకెళ్లింది. తొలిసారిగా ఇంతటి భారీ ఉపగ్రహాన్ని ఇస్రో నింగిలోకి పంపింది. కేవలం 15 నిమిషాల్లోనే బ్లూబర్డ్ ప్రయోగం విజయవంతమైంది. అమెరికాకు చెందిన ఏఎస్‌టీ స్పేస్ మొబైల్ సంస్థతో కలిసి ఇస్రో ఈ ప్రయోగం నిర్వహించింది. మిగతా 2లో...

## సంక్రాంతికి గ్రామాల్లో అన్న క్యాంటీన్లు

**గ్రామీణ ప్రాంతాల్లో సంక్రాంతి కానుకగా ప్రారంభం కానున్న 70 అన్న క్యాంటీన్లు**

**జనవరి 13 నుంచి 15 మధ్య క్యాంటీన్లు ప్రారంభించే యోచనలో ప్రభుత్వం**

**పట్టణ ప్రాంతాల్లో ఇప్పటికే కొనసాగుతున్న 205 క్యాంటీన్లు**




విజయవాడ,**డిసెంబర్24ప్రజావినికిడి:** గ్రామీణ ప్రజలకు సంక్రాంతి కానుకగా ఏపీ ప్రభుత్వం అన్న క్యాంటీన్లు ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా గ్రామీణ నియోజకవర్గ, మండల కేంద్రాల్లో ఒకేసారి 70 అన్న క్యాంటీన్లు ప్రారంభించనున్నట్లు తెలిపింది. మిగతా 2లో...

## 2029 ఎన్నికల్లో పోటీకి సిద్ధం

**బాపు పిలిచినా బీఆర్ఎస్‌లోకి వెళ్లను**

**-ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటం**

**తెలంగాణ జాగృతి అధ్యక్షులు కల్వకుంట్ల కవిత -యాదాద్రి భువనగిరిలో స్వర్ణకారులను కలిసిన ఎమ్మెల్సీ**

భువనగిరి **డిసెంబర్24ప్రజావినికిడి:** "నేను ఎవరూ వదిలిన బాణాన్ని కాదు.. ప్రజలు వదిలిన బాణాన్ని.. ప్రజల సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తా.. నన్ను మళ్లీ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్వయంగా పార్టీలోకి రావాలని పిలిచినా వెళ్లేది లేదు.. కారణం చెప్పకుండా.. నేను చేసిన తప్పేమిటో చెప్పకుండా సస్పెండ్ చేసి బయటకు గెంటేశారు.." అని తెలంగాణ జాగృతి అధ్యక్షులు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితఅన్నారు. తనను ఆపరేట్ చేసే అంత సీన్ ఎవరికీ లేదన్నారు. 2029 ఎన్నికల్లో స్వతంత్రంగానే పోటీ చేస్తానని ప్రకటించారు. మిగతా 2లో...



## పవన్ కల్యాణ్.. దాతృత్వం

**మూడేళ్ల హామీ నెరవేర్చిన డిప్యూటీ సీఎం**

**ఇచ్చిన మాట ప్రకారం ఇండ్ల నాగేశ్వరమ్మను కలిసిన జనసేనాని**

**ఆమెకు రూ.50 వేల సాయం, మనవడి చదువుకు రూ.లక్ష ప్రకటన**

**ప్రతి నెలా రూ.5 వేల వ్యక్తిగత సహాయానికి హామీ ఇచ్చిన పవన్**

**ఇప్పటం గ్రామంలో భావోద్వేగ వాతావరణం**




2లో.

## నీటి ద్రోహంపై జవాబు చెప్పలేక నిక్కృష్టపు మాటలు

**రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా చలనం లేని సిఎం**

**ఎక్స్ వేదికగా మండిపడ్డ కెటిఆర్**

హైదరాబాద్, **డిసెంబర్24ప్రజావినికిడి:** 2028లో తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టడం ఖాయమని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. కోస్గి సభలో సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై కేటీఆర్ మండిపడ్డారు. నీటి ద్రోహంపై జవాబు చెప్పలేక నిక్కృష్టపు మాటలు మాట్లాడుతున్నారని 'ఎక్స్' వేదికగా ధ్వజమెత్తారు. 'జల హక్కులను కాపాడటం రేవంత్‌రెడ్డికి చేతకాదు. పాలమూరు ప్రాజెక్టు గొంతుకోసి.. సొంత జిల్లానే దగా చేస్తున్నారు. తెలంగాణ సోయిలేని.. రాష్ట్ర ప్రయోజనాలు రక్షించలేని వ్యక్తి రేవంత్‌రెడ్డి. శాసన సభలో.. జనసభలో ప్రతిచోటా కాంగ్రెస్ జలద్రోహాన్ని ఎండగడతాం. జనం అన్నీ గమనిస్తున్నారు.. మిగతా 2లో...



## పి పి పి విధానంపై వెనకడుగులేదు


**పేదలకు నాణ్యమైన వైద్యంలో రాజీలేదు**


**పిపిపి విధానం దేశవ్యాప్తంగా అమలువుతోంది**

**విమర్శలను సమర్థంగా తిప్పి కొట్టాల్సిందే**

**అధికారులతో సమీక్షలో సిఎం చంద్రబాబు స్పష్టీకరణ**

అమరావతి, **డిసెంబర్24ప్రజావినికిడి:** పేదలకు నాణ్యమైన వైద్యంలో రాజీలేదని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. వైద్య ఆరోగ్య శాఖపై సమీక్ష నిర్వహించిన సీఎం.. పీపీపీ విధానంపై ముందుకేనని తేల్చి చెప్పారు. తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టాలని సూచించారు. కేంద్రం మార్గదర్శకాల మేరకు వీజీఎఫ్‌కు నిర్ణయం తీసుకున్నామన్నారు. వీజీఎఫ్ కింద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 30 శాతం చొప్పున ఆర్థిక మద్దతు ఉంటుందని తెలిపారు. టెండర్ల ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఆంధ్రప్రదేశ్‌లో మెడికల్ కాలేజీల వ్యవహారం కూటమి సర్కార్, వైసీపీ మధ్య తీవ్రమైన యుద్ధానికే తెరలేపింది.. పీపీపీ మోడ్‌ను వ్యతిరేకిస్తూ వైసీపీ పెద్ద ఎత్తున ఆందోళన, నిరసన కార్యక్రమాలు నిర్వహించి.. చివరకు కోటికి పైగా సంతకాలను గవర్నర్‌కు అందజేసిన విషయం విదితమే కాగా.. మిగతా 2లో...





## కరుణామయుడి జన్మదినం

ప్రపంచవ్యాప్తంగా వందల కోట్ల మందికి సంబరం.

6లో.

# బాహుబలి రాకెట్ ప్రయోగం విజయవంతం

(మొదటి పేజీ తరువాయి)

ప్రపంచంలో ఎక్కడి నుంచైనా 4.జి, 5జి సేవలను బ్లూ బార్డ్ బ్లాక్-2 అందించనుంది. ఎల్‌వీఎం 3 రాకెట్ సిరీస్‌లో ఇది 9వ ప్రయోగం. ఈ సందర్భంగా ఇస్రో చైర్మన్ నారాయణన్ మాట్లాడుతూ.. బాహుబలి ప్రయోగం విజయవంతమైందన్నారు. ఎల్‌వీఎంప్రయోగాల్లో సంపూర్ణ విజయాలు సాధిస్తున్నామని తెలిపారు. అతి తక్కువ సమయంలో రాకెట్ రూపొందించి విజయవంతం చేశామన్నారు. అమెరికన్ కస్టమర్ కోసం ప్రయోగం చేపట్టామని చెప్పారు. ప్రపంచంలో అత్యుత్తమ ప్రయోగాల్లో ఇది ఒకటన్నారు. 34 దేశాలకు ఇస్రో సేవలందిస్తోందని అన్నారు. గగన్‌యాన్ కోసం ఈ ప్రయోగం మరింత ఆత్మవిశ్వాసం కలిగిస్తోందని తెలిపారు. ఇస్రోపై అమెరికా పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టామని ఇస్రో చైర్మన్ తెలిపారు. ఈ ప్రయోగం ఇస్రోకి చారిత్రాత్మకమైన విజయమన్నారు. వాణిజ్య ప్రయోగాలలో మరోసారి సత్తా చాటామని తెలిపారు. అత్యంత కీలకమైన ఈ ప్రయోగం 52 రోజుల్లోనే సిద్ధం చేసి ప్రయోగం చేపట్టామని చెప్పారు. మన శాస్త్రవేత్తల సమిష్టి విజయం.. ఎల్‌వీఎం 3 - ఎం 6 రాకెట్ ప్రయోగం అని చెప్పుకొచ్చారు. ఈ ప్రయోగ విజయం తమకు అత్యంత ధైర్యాన్ని కల్పించిందన్నారు. ఎల్‌వీఎం ప్రయోగాలలో ఈ ప్రయోగం మూడవ వాణిజ్య ప్రయోగమని వెల్లడించారు. ఎల్‌వీఎం రాకెట్లనే చంద్రయాన్ 4, 5కు ఉపయోగిస్తున్నామన్నారు. భవిష్యత్తులో మానవ రహిత ప్రయోగాలని చేపట్టబోతున్నామని ప్రకటించారు. వాణిజ్య ప్రయోగ ఒప్పందాలు పూర్తయిన వెంటనే వరస వాణిజ్య ప్రయోగాలని చేపడుతున్నామన్నారు. భవిష్యత్తులో నావిగేషన్ ప్రయోగాలు, అంతరిక్షంలో స్పేస్ స్టేషన్‌ను ఏర్పాటు చేస్తున్నామని ఇస్రో చైర్మన్ నారాయణన్ పేర్కొన్నారు.

## నీటి ద్రోహంపై జవాబు చెప్పలేక
# నికృష్టపు మాటలు

సందర్భం వచ్చినప్పుడు తొక్కి నారతీస్తారు' అని కేటీఆర్ అన్నారు. రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో 750 మందికి పైగా రైతులు మరణించినా సీఎం రేవంత్ రెడ్డికి కనీసం చీమ కుట్టినట్టు కూడా లేదని కేటీఆర్ విమర్శించారు. పంట కొనే దిక్కులేక కొనుగోలు కేంద్రం వద్దే జమ్మన్న అనే రైతు గుండెపోటుతో కుప్పకూలి మరణించడం అత్యంత బాధాకరమని పేర్కొన్నారు. గద్వాల జిల్లా మానవపాడు మండలంలోని కలుకుంట్ల మొక్కజొన్న కేంద్రం వద్ద జరిగిన ఈ ఘటనకు పూర్తి బాధ్యత ముఖ్యమంత్రిదే అని చెప్పారు. నాలుగు రోజులుగా పడిగాపులు పడుతున్నా కూడా మొక్కజొన్న పంట కొనకుండా కాంగ్రెస్ సర్కారు అన్నదాత నిండు ప్రాణాన్ని బలితీసుకుందన్నారు. ఓ వైపు పెట్టుబడి సాయం అందక అప్పుల పాలై రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, మరోవైపు భారీ వర్షాలతో పంట నష్టపోయినా కూడా కనీసం పరిహారం అందక కౌలు రైతులు సైతం బలవన్మరణాలకు పాల్పడుతున్నారని చెప్పారు. ఇంకోవైపు పనికిరాని యాప్‌లతో యూరియా అందక అన్నదాతలు మళ్లీ ఈ సీజన్‌లోనూ అష్టకష్టాలు పడుతున్నారన్నారు. దేళ్లపాటు సంతోషంగా సాగిన సాగును కన్నీటి సేద్యంగా మార్చి.. వ్యవసాయ రంగాన్ని పూర్తిగా సంక్షోభంలోకి నెట్టిన ఈ పాపం ఊరికే పోదని చెప్పారు. కొనుగోలు కేంద్రాల వద్ద పడిగాపులు పడుతున్న రైతుల కష్టాలు తీర్చేందుకు ఇప్పటికైనా రేవంత్ సర్కార్ మొద్దు నిద్ర వీడాలని అన్నారు. ముఖ్యమంత్రి నిర్వాకంతో ఇవాళ గుండె పగిలి మరణించిన జమ్మన్న కుటుంబానికి రూ.25లక్షల పరిహారం అందిచాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

## మూడు కొత్త ఎయిర్‌లైన్స్‌కు గ్రీన్ సిగ్నల్

(మొదటి పేజీ తరువాయి)

శంఖ్ ఎయిర్, అల్ హింద్ ఎయిర్, ఫ్లైఎక్స్‌ప్రెస్ అనే మూడు సంస్థలకు నిరభ్యంతర పత్రాలు జారీ చేసినట్లు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ప్రకటించారు. ఈ నెల ఆరంభంలో కొత్త ఫ్లైట్ డ్యూటీ టైమ్ లిమిటేషన్) నిబంధనల కారణంగా ఇండిగో ఎయిర్‌లైన్స్ తీవ్రమైన సిబ్బంది కొరతను ఎదుర్కొంది. ఫలితంగా, కేవలం వారం రోజుల్లోనే 5,000కు పైగా విమాన సర్వీసులను రద్దు చేయాల్సి వచ్చింది. ఈ పరిణామం దేశవ్యాప్తంగా ప్రయాణికులను తీవ్ర ఇబ్బందులకు గురిచేయడమే కాకుండా, దేశీయ విమానయాన రంగంలో కేవలం ఒకటి, రెండు సంస్థలపై ఆధారపడటంలోని ప్రమాదాలను బహిర్గతం చేసింది. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వం కొత్త సంస్థలను ప్రోత్సహించేందుకు వేగంగా అడుగులు వేసింది. ఈ విషయాన్ని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు తన 'ఎక్స్' (ట్విట్టర్) ఖాతా ద్వారా వెల్లడించారు. "గత వారం రోజులుగా భారత గగనతలంలోకి అడుగుపెట్టాలని ఆశిస్తున్న శంఖ్ ఎయిర్, అల్ హింద్ ఎయిర్, ఫ్లైఎక్స్‌ప్రెస్ బృందాలతో సమావేశమవడం సంతోషంగా ఉంది. శంఖ్ ఎయిర్‌కు ఇప్పటికే ఎన్‌ఓసీ లభించగా, అల్ హింద్ ఎయిర్, ఫ్లైఎక్స్‌ప్రెస్‌లకు ఈ వారం ఎన్‌ఓసీలు మంజూరు చేశాం," అని ఆయన తెలిపారు. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న భారత విమానయాన మార్కెట్లో మరిన్ని సంస్థలను ప్రోత్సహించడమే తమ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. "ప్రధానమంత్రి మోదీ విధానాల మేరకు, ఉడాన్ వంటి పథకాల ద్వారా ఇప్పటికే స్టార్ ఎయిర్, ఇండియా వన్ ఎయిర్, ఫ్లై91 వంటి చిన్న సంస్థలు ప్రాంతీయ కనెక్టివిటీలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఈ రంగంలో వృద్ధికి ఇంకా ఎంతో అవకాశం ఉంది," అని రామ్మోహన్ నాయుడు వివరించారు.

## సంక్రాంతికి గ్రామాల్లో అన్న క్యాంటీన్లు

(మొదటి పేజీ తరువాయి)

ప్రస్తుతం వివిధ దశల్లో ఉన్న క్యాంటీన్ల నిర్మాణ పనులు జనవరి 10లోగా పూర్తి చేయనుండగా, జనవరి 13 నుంచి 15 మధ్య క్యాంటీన్లు ప్రారంభించే యోచనలో ప్రభుత్వం ఉంది.

కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత ఇప్పటికే పట్టణ ప్రాంతాల్లో 205 అన్న క్యాంటీన్లు ప్రారంభించి కొనసాగిస్తున్న సంగతి తెలిసిందే. వీటిలో రోజూ మూడు పూటలా కలిపి 2 లక్షల మందికిపైగా ప్రజలు భోజనం చేస్తున్నారు. ఉదయం, రాత్రి అల్పాహారం, మధ్యాహ్నం భోజనాన్ని పూటకు రూ.5కే అందిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లోనూ క్యాంటీన్లు ఏర్పాటు చేయాలన్న ఎమ్మెల్యేల విజ్ఞప్తి నేపథ్యంలో ప్రభుత్వం మరో 70 క్యాంటీన్లను మంజూరు చేసింది.

పట్టణాలు, నగరాల్లో కొనసాగుతున్న 205 అన్న క్యాంటీన్ల ద్వారా ఇప్పటి వరకు 7.20 కోట్ల మందికిపైగా పేదలకు ఆహారం అందించారు. వీరిలో 3.16 కోట్ల మంది మధ్యాహ్న భోజనం చేయగా, 2.62 కోట్ల మంది ఉదయం అల్పాహారం, 1.42 కోట్ల మంది రాత్రి అల్పాహారం పొందారు. విశాఖపట్నం, ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల్లో అన్న క్యాంటీన్లకు అత్యధిక స్పందన లభిస్తోంది.

# డీజీపీ శివధర్ రెడ్డి నియామక ఉత్తర్వులు

### రద్దుకు రాష్ట్ర హైకోర్టు నిరాకరణ

### తదుపరి విచారణ జనవరి 20వ తేదీకి వాయిదా




హైదరాబాద్, **డిసెంబర్24ప్రజావినికిడి:**రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి నియామక ఉత్తర్వులు రద్దు చేసేందుకు తెలంగాణ హైకోర్టు నిరాకరించింది. రెండు వారాల్లోగా డీజీపీల ప్యానెల్ లిస్టును యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ)కి పంపాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా డీజీపీ ఎంపిక ఉండాలని హైకోర్టు ఈ సందర్భంగా స్పష్టం చేసింది. ప్యానెల్ లిస్టును యూపీఎస్సీకి పంపిన తర్వాత కౌంటర్ దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశించింది. ఈ కేసులో తదుపరి విచారణను జనవరి 20వ తేదీకి వాయిదా వేసింది. ఇటీవల తెలంగాణ డీజీపీగా శివధర్ రెడ్డిని రేవంత్ రెడ్డి ప్రభుత్వం నియమించింది. ఈ నియామకాన్ని హైదరాబాద్‌కు చెందిన సోషల్ వర్కర్ టి. మధన్ గోపాల్ రావు హైకోర్టులో సవాల్ చేశారు. ఈ ఏడాది సెప్టెంబర్‌లో ప్రభుత్వం జారీ చేసిన డీజీపీ నియామక ఉత్తర్వులు 2018 నాటి సుప్రీంకోర్టు జారీ చేసిన గైడ్ లైన్స్‌కు పూర్తి వ్యతిరేకమంటూ పిటిషనర్ వ్యక్తిగతం హాజరై ఈ కేసును హైకోర్టులో వాదించారు. డీజీపీ పదవి విరమణకు కనీసం 3 నెలల ముందుగానే యూపీఎస్సీకి రాష్ట్ర ప్రభుత్వం డీజీపీ భర్తీ వివరాలను సమర్పించాల్సి ఉందన్నారు. అర్హులైన ఐపీఎస్ అధికారుల జాబితాను యూపీఎస్సీకి పంపడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. దాంతో శాశ్వత నియామక ప్రక్రియ ఆగిందని వివరించారు. అనంతరం ఈ పిటిషన్‌పై హైకోర్టు పలుమార్లు విచారణ జరిపింది. తాజాగా డీజీపీ నియామక ఉత్తర్వులు రద్దు చేసేందుకు తెలంగాణ హైకోర్టు నిరాకరించింది.

# పి పి పి విధానంపై వెనకడుగులేదు

(మొదటి పేజీ తరువాయి)

ఆంధ్రప్రదేశ్‌లో కొత్తగా నిర్మించనున్న మెడికల్ కాలేజీల టెండర్ల ప్రక్రియపై సీఎం నారా చంద్రబాబు నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో వైద్య విద్య, వైద్య మౌలిక సదుపాయాల కల్పన విషయంలో వెనక్కి తగ్గేదే లేదని ఆయన స్పష్టం చేశారు. అమరావతిలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో సీఎం మాట్లాడుతూ.. టెండర్ల ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అంతేకాదు, బిడ్డర్స్ తో నేరుగా సంప్రదింపులు జరపాలన్న సూచన కూడా చేశారు. ఆదోని మెడికల్ కాలేజీ విషయంలో ముందుకొచ్చిన సంస్థతో ఒప్పందం ఖరారు చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. కాలేజీ నిర్మాణం త్వరగా ప్రారంభమయ్యేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. దేశవ్యాప్తంగా పీపీపీ విధానం విజయవంతంగా అమలులో ఉందని గుర్తుచేసిన చంద్రబాబు.. ఏపీలో కూడా మెడికల్ కాలేజీలను అదే విధానంలో నిర్మించి, ప్రజలకు భారంలేకుండా మెరుగైన వైద్య విద్య అందిస్తామని తెలిపారు. మెడికల్ కాలేజీల నిర్మాణం రాష్ట్ర అభివృద్ధిలో కీలకం. ఇందులో రాజీ లేదు. ఆలస్యం లేకుండా ముందుకు వెళ్లాలి అని తేల్చి చెప్పారు సీఎం చంద్రబాబు నాయుడు.. సీఎం వ్యాఖ్యలతో టెండర్ల ప్రక్రియ మరింత వేగం పుంజుకునే అవకాశం కనిపిస్తోంది. వైద్య రంగ విస్తరణలో ప్రభుత్వం దూకుడుగా ముందుకెళుతుండటంతో.. రాష్ట్రంలో వైద్య విద్యకు కొత్త ఊపు రానుంది అని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఆదోని మెడికల్ కాలేజ్ నిర్మాణానికి ముందుకొచ్చిన సంస్థతో ఒప్పందం చేసుకోవాలన్నారు. మంత్రి సత్యకుమార్ యాదవ్, వైద్యారోగ్యశాఖ ఉన్నతాధికారులు సమావేశంలో పాల్గొన్నారు.

### స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్
### పౌరులకు మెరుగైన సేవలు అందించేలా కార్యాచరణ
### స్వర్ణాంధ్ర లక్ష్యాలను సాధనపై సిఎం చంద్రబాబు



స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్ విధానంలో వేగంగా పౌరులకు మెరుగైన సేవలు అందించేలా కార్యాచరణ రూపొందించాలని చంద్రబాబు స్పష్టం చేశారు. సుస్థిరాభివృద్ధితో పాటు స్వర్ణాంధ్ర లక్ష్యాలను సాధించేందుకు నిర్దేశించుకోవాల్సిన అంశాలపై అధికారులతో సీఎం చర్చించారు. స్వర్ణాంధ్ర లక్ష్యాలు, పది సూత్రాల అమలుపై ఏపీ సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. సచివాలయంలో నిర్వహించిన ఈ సమావేశానికి సీఎస్ విజయానంద్‌తో పాటు జలవనరులు, రెవెన్యూశాఖ ఉన్నతాధికారులు హాజరయ్యారు. ప్రభుత్వ శాఖల మధ్య మెరుగైన సమన్వయం, తక్కువ వ్యయంతో ఇంధనం, విద్యుత్, రవాణా, నీటి భద్రత అందించటమే లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. జీరో పావర్టీ, మానవ వనరుల అభివృద్ధి, ఉద్యోగాల కల్పన, సాంకేతికత మేళవింపు తదితర అంశాల ఆధారంగా లక్ష్యాలపై అధికారులకు దిశానిర్దేశంచేశారు.

# కేసీఆర్‌కు మళ్లీ అధికారం కల్లే!

(మొదటి పేజీ తరువాయి)

నారాయణపేట జిల్లా కోస్గిలో ఏర్పాటు చేసిన సర్పంచ్‌ల సన్మాన సభలో సీఎం మాట్లాడుతూ.. కేసీఆర్‌పై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. 'రెండేళ్ల తర్వాత కేసీఆర్ బయటకు వచ్చి తోలు తీస్తానంటున్నారు. కేసీఆర్‌వి సోయిలేని మాటలు.. స్థాయిలేని విమర్శలు. గతంలో నన్ను, నా కుటుంబాన్ని ఎన్నో రకాలుగా ఇబ్బందులు పెట్టారు. పగ సాధించడం మెదలుపెడితే రాష్ట్రానికి నష్టం జరుగుతుందని వదిలిపెట్టా. నేను ప్రమాణం చేసినప్పుడే కూలబడ్డారు.. ఇంతకంటే పెద్ద శిక్ష ఇంకేం ఉంటుంది. ఫాంహౌస్‌ను కేసీఆర్ బందీఖానాగా మార్చుకుని చుట్టూ పోలీసులున్నారు. చర్లపల్లికైనా, చంచల్‌గూడ జైలుకు పంపినా అదే పరిస్థితి ఉంటుంది కదా. నన్ను గెలకవద్దు.. మర్యాదగా ఉండదని మాట్లాడటం లేదు. నల్లమల నుంచి వచ్చి జడ్పీటీసీ, ఎమ్మెల్యే, ఎంపీ తర్వాత సీఎం అయ్యా అంటూ ఘాటైన విమర్శలు చేశారు. పాలమూరు రంగారెడ్డి, ఎస్ఎల్‌బిసి వంటి ప్రాజెక్టులను పండబెట్టిన ఘనుడవని విమర్శించారు. స్థిరాస్తి వ్యాపారం దందా చేస్తున్నానని కేసీఆర్ ఆరోపిస్తున్నారు. ఇదేం పాస్‌పోర్టు బ్రోకర్ వ్యవహారం కాదు. దుబాయ్ పంపుతామని ఎవరినీ మోసం చేయలేదు. రియల్ ఎస్టేట్ వ్యాపారంతో రాష్ట్రానికి ఆదాయం వస్తుంది. మరో వైపు.. హైదరాబాద్‌లో స్థిరాస్తి వ్యాపారం పడిపోయిందని కేటీఆర్ చెబుతున్నారు. కక్ష సాధింపు రాజకీయాలు చేయం.. ఎవరి పాపాన వారు పోతారని వదిలేశాం. మైకు ముందుకు రావట్లేదు.. దాక్కున్నానని కేటీఆర్ ఆరోపిస్తున్నారు. నువ్వెంత.. నీ స్థాయి ఎంత? తండ్రి పేరు చెప్పుకొని బతుకుతున్నావు. ఏపీలో చదువుకున్న కేటీఆర్‌కు తెలంగాణ గురించి ఏం తెలుసు? మా ఊరికొస్తావా? మీ ఊరికి రావాలా? ఎవరు భయపడుతున్నారో తెలుస్తుంది. గజ్వేల్‌లో లక్షలాది మంది కార్యకర్తలతో నిరసన చేపడితో పాతాళానికి వెళ్లారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో 119 సీట్లు అయితే.. 2/3 వంతు మెజార్టీతో 80కి పైగా సీట్లతో మళ్లీ మేమే అధికారంలోకి వస్తాం. ఒకవేళ 153 సీట్లయితే.. 100కి పైగా స్థానాల్లో విజయం సాధించి రెండో సారి ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేస్తాం. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు రాసి పెట్టుకోండి.. ఇదే నా సవాల్. నేను రాజకీయం చేసినంత కాలం కాలకూట విషం లాంటి కేసీఆర్ కుటుంబాన్ని అధికారంలోకి రానివ్వను.. ఇదే నా శపథం. కొడంగల్ బిడ్డగా ఈ గడ్డపై నుంచి శపథం చేస్తున్నా. నేను రాజకీయాల్లో ఉన్నంత కాలం... వచ్చే ఎన్నికల్లో కేసీఆర్ కుటుంబానికి అధికారమనేది కల. భారత రాష్ట్ర సమితి, కేసీఆర్ చరిత్ర ఖతమే. మీ పార్టీకి, మీకు భవిష్యత్తు లేదు. బీఆర్ఎస్, కేసీఆర్ గతమే.. తెలంగాణ భవిష్యత్తు కాంగ్రెస్. గత చరిత్రతో ఒరిగేదేమీ లేదని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓడించాం. పార్లమెంట్ ఎన్నికల్లో గుండు సున్నా ఇచ్చాం. కంటోన్మెంట్‌లో బండకేసి కొట్టాం. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో బోరబండలో బండ కింద పాతిపెట్టినం. 12,726 పంచాయతీల్లో 8,335 మంది సర్పంచ్‌లను గెలిపించుకున్నాం. ఇన్ని సార్లు ఓడించినా.. ఇంకా నాదే పైచేయి అంటారా? 2029 అసెంబ్లీ ఎన్నికల్లో తేల్చుకుందాం రండి. ఇప్పటికైనా కేసీఆర్ వయసును గౌరవిస్తాం. ఈనెల 29 నుంచి అసెంబ్లీ సమావేశాలు జరగబోతున్నాయి. మీరు చెప్పిన అన్ని అంశాలపై చర్చిద్దాం రండి. అసెంబ్లీలో చర్చించకుండా ఫాంహౌస్‌లో నిద్రపోయి.. ఖాళీగా ఉన్నప్పుడు పార్టీ ఆఫీసుకు వచ్చి ప్రెస్‌మీట్‌లు పెట్టడం కాదు. నిజమైన చర్చ అసెంబ్లీలో చేద్దాం.. ఎవరు ఏం మాట్లాడుతున్నారో ప్రజలు వింటారని కేసీఆర్ , ఆయన కుటుంబంపై నిప్పులు చెరిగారు. అత్యంత ఘాటైన పదజాలంతో విరుచుకుపడిన సీఎం, తనను , తన కుటుంబాన్ని గతంలో కేసీఆర్ వేధించారని, జైల్లో పెట్టి ఇబ్బందులకు గురిచేశారని గుర్తు చేసుకున్నారు. ఆయన చేసిన పాపాలే ఆయనను వెంటాడుతున్నాయి. జైల్లో పెట్టి ప్రభుత్వ ఖర్చుతో ఆయనకు తిండి పెట్టడం ఎందుకని నేను ఒక్క కేసు కూడా పెట్టకుండా వదిలేశాను. కానీ ఇప్పుడు సోయి లేకుండా మాట్లాడుతూ తోలు తీస్తా అని స్థాయి లేని మాటలు మాట్లాడుతున్నారని రేవంత్ రెడ్డి మండిపడ్డారు. కేసీఆర్ వ్యాఖ్యలకు ప్రతిసవాల్ విసురుతూ, 'రా.. నీ చింతమడకకు రమ్మంటావా లేక కొడంగల్ వస్తావా? ఎక్కడైనా తేల్చుకుందాం. మటన్ కొట్టు మస్తాన్ దగ్గర పొట్టేలును కోసిన తర్వాత తోలు తీసే పని కేసీఆర్‌కు ఇమ్మని చెప్పాను. సాయంత్రం వెళ్లేటప్పుడు దావత్ కోసం ముక్కో బొక్కో ఇచ్చి పంపమని సూచించాను. నన్ను గెలికితే నేను మాట్లాడటం మొదలుపెడితే నువ్వు ఉరి వేసుకుని చస్తావు.

మల్లన్న సాగర్‌లో పడి చావాల్సిందే అని అన్నారు. ఆస్తిలో వాటా ఇవ్వాల్సి వస్తుందనే భయంతో సొంత బిడ్డను, అల్లుడిని వెళ్లగొట్టాడని, సొంత చెల్లెలిని పండుగకు కూడా ఇంటికి పిలవలేని వ్యక్తి తన గురించి మాట్లాడటం హాస్యాస్పదమని ఎద్దేవా చేశారు. 'పిడకల మూతి బోడిలింగం లాంటి కేటీఆర్, నువ్వు, నీ జాతి అంతా వచ్చినా నేను భయపడను. మీ రాజకీయం ఏంటో చూపిస్తా, రాసి పెట్టుకో' అని సవాల్ విసిరారు.

సమావేశంలో పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, మంత్రి వాకిటి శ్రీహరి , ఇతర ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

--------------

# హాస్టల్ విద్యార్థినులతో కలిసి భోజనం చేసిన ఉప ముఖ్యమంత్రి

### ఖమ్మంలో గిరిజన సంక్షేమ బాలికల డిగ్రీ కళాశాలను ఆకస్మికంగా సందర్శించిన మంత్రి

**డిసెంబర్24ప్రజావినికిడి:**

తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క ఖమ్మం జిల్లాలో విద్యార్థినులతో కలిసి భోజనం చేశారు. ఈ రోజు ఆయన జిల్లాలోని వైరా నియోజకవర్గం, కొనిజర్ల మండలంలో గల తెలంగాణ గిరిజన సంక్షేమ బాలికల గురుకుల డిగ్రీ కళాశాలను ఆకస్మికంగా సందర్శించారు. ఆయన వసతి సౌకర్యాలు, బోధన నాణ్యతను ప్రత్యక్షంగా పరిశీలించారు. అనంతరం విద్యార్థినులతో కలిసి భోజనం చేశారు. విద్య, వైద్యం, సంక్షేమ రంగాల అభివృద్ధి పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో ముందుకు సాగుతోందని మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు.



# పవన్ కల్యాణ్.. దాతృత్వం

### మూడేళ్ల హామీ నెరవేర్చిన డిప్యూటీ సీఎం

గుంటూరు, **డిసెంబర్24ప్రజావినికిడి:**

: గ్రామస్థురాలు ఇండ్ల నాగేశ్వరమ్మకు ఇచ్చిన హామీ మేరకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జిల్లాలోని ఇప్పటం గ్రామంలో బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా వృద్ధురాలు ఇండ్ల నాగేశ్వరమ్మ నివాసానికి వెళ్లి ఆమెను పరామర్శించారు. నీ బిడ్డగా నీ ఇంటికి వచ్చానంటూ నాగేశ్వరమ్మ కాళ్లకు పవన్ నమస్కరించారు. ఆపై వృద్ధురాలికి కొత్త బట్టలు ఇవ్వడంతో పాటు రూ.50 వేల నగదు, వికలాంగుడైన ఆమె మనవడికి లక్ష రూపాయలను డిప్యూటీ సీఎం అందజేశారు. అంతే కాకుండా పవన్ కళ్యాణ్ తన ఎమ్మెల్యే జీతం నుంచి రూ.5 వేలు ప్రతినెల పెన్షన్ రూపంలో వృద్ధురాలికి ఇస్తామని హామీ ఇచ్చారు. అలాగే అనారోగ్యంతో బాధపడుతున్న ఇండ్ల నాగేశ్వరమ్మ కుమారుడు కోసం రూ.3 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్‌ను అందజేశారు. భవిష్యత్తులో



అండగా ఉంటామని వృద్ధురాలికి హామీ ఇచ్చారు. ఎప్పుడు ఎలాంటి సహాయం కావాలన్నా పార్టీ ఆఫీస్‌కు రావాలని ఇండ్ల నాగేశ్వరమ్మకు పవన్ కళ్యాణ్ చెప్పారు. పవన్ రాకతో నాగేశ్వరమ్మ సంతోషం వ్యక్తం చేసింది. గత వైసీపీ హయాంలో రోడ్డు విస్తరణ పేరుతో ఇప్పటంలో జనసేన కార్యకర్తల ఇళ్లను కూల్చివేసిన విషయం తెలిసిందే. జనసేన ఆవిర్భావ సభకు భూములు ఇచ్చారనే కక్షతోనే ఇళ్లను కూల్చేశారనే ఆరోపణలు ఉన్నాయి. విషయం తెలిసిన వెంటనే



అప్పట్లో గ్రామంలో పర్యటించిన పవన్.. బాధితులకు అండగా నిలిచారు. ఈ క్రమంలో వృద్ధురాలు ఇండ్ల నాగేశ్వరమ్మ కూడా పవన్‌ను కలిశారు. ఎన్నికల్లో గెలిచాక తమ గ్రామానికి రావాలని పవన్‌ను వృద్ధురాలు కోరారు. ఆమెకు ఇచ్చిన మాట ప్రకారం బుధవారం పవన్ ఇప్పటం గ్రామంలో పర్యటించి వృద్ధురాలిని పరామర్శించడంతో పాటు ఆమెకు ఆర్థిక సాయాన్ని అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు


ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం | తెలుగు దినపత్రిక
గురువారం 25 డిసెంబర్ 2025

## ఇంకెంత మంది ప్రాణాలు పోతే

# షాద్‌నగర్ చౌరస్తా విస్తీర్ణం చేస్తారు?

### -నిరసనకు మద్దతు తెలిపిన బిజెపి నేత అందే బాబయ్య.



**ప్రజావినికిడి,(షాద్‌నగర్):**
పట్టణ ముఖ్య కూడలి చౌరస్తాను వెంటనే విస్తీర్ణం చేయండి అంటూ చౌరస్తాలో సామాన్యుడు రాము వినూత్న రీతిలో ఫ్లాప్ కార్డులతో నిరసనకు దిగారు. లక్షల సంఖ్యలో వాహనాల రాకపోకలతో నిత్యం రద్దీగా ఉండే షాద్‌నగర్ ప్రధాన చౌరస్తా ప్రమాదాలకు అడ్డాగా మారింది. ఈ చౌరస్తా వద్ద ఇప్పటివరకు పదుల సంఖ్యలో ప్రమాదాలు జరిగి అనేక మంది ప్రాణాలు కోల్పోయిన ఘటనలు చోటు చేసుకున్నాయి. గతంలో ఇదే ప్రాంతంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తండ్రి-కూతురు మృతి చెందిన ఘటన ప్రజలను కలిచివేసింది. ఈ నేపథ్యంలో స్థానిక ప్రజాప్రతినిధులు,సంబంధిత ఆర్ అండ్ బి అధికారులు,మున్సిపల్ శాఖ,ట్రాఫిక్ పోలీస్ విభాగం అధికారులు ఇప్పటికైనా స్పందించి చౌరస్తా విస్తీర్ణం చేయాలని రాము డిమాండ్ చేశారు. ఇప్పటివరకు మున్సిపల్ అధికారులకు ఐదు సార్లు ఫిర్యాదు చేశాను. ఆర్ అండ్ బి అధికారుల దృష్టికి కూడా సమస్యను తీసుకెళ్లాను. కానీ ఫలితం మాత్రం శూన్యం. కోర్టు వివాదాలు ఉన్నాయంటూ తప్పించుకుంటున్నారు ప్రజల ప్రాణాలు పోతున్నా అధికారుల్లో చలనం కనిపించడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేశారు. చౌరస్తా వద్ద రోడ్డు విస్తీర్ణం, స్పీడ్ బ్రేకర్లు,సిగ్నల్స్, డివైడర్లు సరైన రీతిలో ఏర్పాటు చేయకపోవడం వల్లే ఈ దుర్ఘటనలు జరుగుతున్నాయని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి తక్షణమే చర్యలు తీసుకొని, మరిన్ని ప్రాణాలు పోకుండా విస్తరణ చేపట్టి ప్రజల రవాణా భద్రతను కాపాడాలని షాద్‌నగర్ ప్రజలు గళమెత్తుతున్నారు.

## సైదాబాద్ పోలీసుల సక్సెస్

### : 59 సెల్ ఫోన్ల రికవరీ

#### సిఈఐఆర్ పోర్టల్ ద్వారా గుర్తించి ఫిర్యాదుదారులకు అప్పగింపు



**ప్రజావినికిడి,సైదాబాద్ :**పోలీస్ స్టేషన్ పరిధిలో సెల్ ఫోన్ల చోరీ కేసుల్లో పోలీసులకు గణనీయమైన విజయం లభించింది. సైదాబాద్ పోలీస్ స్టేషన్ క్రైమ్ బృందం, సిఈ ఐ ఆర్ సెంట్రల్ సెంట్రల్ ఈక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్ సహకారంతో మొత్తం 59 దొంగిలించబడిన మొబైల్ ఫోన్లను గుర్తించి స్వాధీనం చేసుకుంది. అనంతరం ఆయా మొబైల్ ఫోన్లను సంబంధిత ఫిర్యాదుదారులకు తిరిగి అప్పగించారు. ఈ రికవరీ ఆపరేషన్ చైతన్య కుమార్ ఐపీఎస్,డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్, సౌత్-ఈస్ట్ జోన్, హైదరాబాద్,కె. శ్రీకాంత్, అదనపు డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్, సౌత్-ఈస్ట్ జోన్,ఎస్. వెంకట రెడ్డి,అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్, సైదాబాద్ డివిజన్ పర్యవేక్షణలో విజయవంతంగా సాగింది.
ఈ కేసులో బి. చంద్రమోహన్, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, సైదాబాద్ పీఎస్,ఎల్. రవి కుమార్,అదనపు ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ (క్రైమ్) ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం పనిచేసింది. బృందంలో పి. వెంకటేశ్వర్లు (ఎస్ఐ), ఏఎస్ఐ అశోక్, పిసి జి. సాయి కిరణ్, పిసి కె.శ్రీకాంత్,పిసి కె.శివ శంకర్,పిసి సాయి విక్రమ్,పిసి వెంకటేశం, హెచ్‌జి విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.
సెల్ ఫోన్ పోయిన లేదా దొంగిలించబడిన వారు తప్పనిసరిగా సేవ్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలని,అలా చేస్తే మొబైల్ ఫోన్లను తిరిగి పొందే అవకాశాలు మెరుగ్గా ఉంటాయని సైదాబాద్ పోలీసులు ప్రజలకు సూచించారు.

### బాంగ్లాదేశ్ హిందువులపై జరుగుతున్న

## దాడులను ఎందుకు ఖండించరు

### : డా.వై.రాజ్ కుమార్



**ప్రజావినికిడి,(హైదరాబాద్):**
బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న దాడులను ఏ ఒక్క సెక్యులర్,కాంగ్రెస్, కమ్యూనిస్ట్ నాయకులు ఎందుకు ఖండించరని బిజెపి నగర కార్యవర్గ సభ్యులు డా.వై.రాజ్ కుమార్ సూటిగా ప్రశ్నించారు. ఎక్కడో గాజా,పాలిస్తీనా పై దాడులు జరుగుతే రోడెక్కి ఏడ్చే నాయకులు ఎక్కడికి పోయారని మండిపడ్డారు. ఇప్పటికైనా హిందువులు మేల్కోవాలని,లేకుంటే చరిత్రలో కనుమరుగైపోతామని అన్నారు. పాకిస్తాన్, బంగ్లాదేశ్,ఆఫ్ఘనిస్తాన్ లో హిందువుల దాడులు ఆపే విధంగా ప్రధానమంత్రి మోడీ ప్రపంచ దేశాలపై ఒత్తిడి తేవాలని కోరారు.

## ఏడుజర్లపల్లిలో హెల్త్ క్యాంపు



**ప్రజావినికిడి,(వాజేడు):డిసెంబర్ 25**,ఏడుజర్లపల్లి కొత్తూరు అదనపు సబ్ సెంటర్, పాతూరు గ్రామంలో మెడికల్ క్యాంపు లను వాజేడు డాక్టర్ యోసిత అద్వర్యంలో"ఎంసిఎచ్%ఉ% ఎపిడమిక్ బృందం వారు హెల్త్ క్యాంపు ఏర్పాటు చేసి,వైద్య పరీక్షలు నిర్వహించి శీతకాలం లో తీసుకోవాల్సిన జాగ్రతల గురించి గర్భిణీ స్త్రీ లకు వివరిచాచారు. జ్వరం తో బాధపతున్న వారిని పరీక్షించి మందుల అందచేశారు శీతకాలం లో వచ్చే వ్యాధుల గురించి అవగాహనా కల్పించి, తీసుకోవసిన జాగ్రతల గురించి వివరించారు 48,మందికి పరిక్షలు చెయ్యగా ఆరుగురు గర్భవతులు,ముగ్గురు పిల్లతల్లులు ఉన్నారు ఇద్దరు జ్వరం పేషెంట్లు ఉన్నారు ఇతరులు 37,మంది ఉన్నారు ఈ కార్యక్రమంలో స్టాఫ్ నర్సు అనూష ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## గుజరాత్ నుంచి తీసుకు వచ్చి పిల్లల విక్రయం

### 20మంది ముఠా సభ్యులను పట్టుకున్నాం

### మాదాపూర్ డీసీపీ రితు రాజ్ వెల్లడి



హైదరాబాద్,**డిసెంబర్24ప్రజావినికిడి::** చిన్నారుల అక్రమ రవాణాకు పాల్పడుతున్న ముఠాను మాదాపూర్ ఎస్‌వోటీ పోలీసులు అరెస్టు చేశారు. వివరాలను మాదాపూర్ డీసీపీ రితు రాజ్ మీడియా సమావేశంలో వెల్లడించారు. గుజరాత్ నుంచి చిన్నారులను తీసుకొచ్చి హైదరాబాద్, మంచిర్యాలలో విక్రయించారు. దాదాపు 20 మంది ముఠా సభ్యులను అదుపులోకి తీసుకున్నాం. ముఠాలో సృష్టి ఫెర్టిలిటీ కేసుకు సంబంధించిన నిందితులు ఉన్నట్టు గుర్తించాం. సృష్టి కేసులో బెయిల్‌పై వచ్చి చిన్నారులను విక్రయిస్తున్నారు. ఒక్కో చిన్నారిని రూ.4లక్షల నుంచి రూ.5 లక్షలకు విక్రయిస్తున్నట్టు దర్యాప్తులో తేలిందని డీసీపీ తెలిపారు. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి పిల్లలను తెచ్చి అమ్ముతున్న ముఠా గుట్టును పోలీసులు రట్టు చేశారు. హైదరాబాద్‌లో దాదాపు 15 మంది పిల్లలను అమ్మిన ముఠాను సైబరాబాద్ ఎస్వోటీ పోలీసులు పట్టుకున్నారు. పక్కా ప్రణాళికతో శిశువులను విక్రయిస్తున్న 12 మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరంతా నగరంలోని ఎనిమిది ఆస్పత్రులకు ఏజెంట్లుగా పనిచేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ ముఠా నుంచి ఇద్దరు బాలలను ఎస్వోటీ పోలీసులు కాపాడారు. అంతే కాకుండా ఒక్కొక్క శిశువు అమ్మకం వెనకాల 15 లక్షల రూపాయల లావాదేవీలు జరిగినట్లు పోలీసుల విచారణలో బయటపడింది.

------

## బేడ బుడగ జంగం సంఘం ఆధ్వర్యంలో ఘన సన్మాన సభ

### స్థానిక సంస్థల్లో గెలిచిన ప్రతినిధులకు ఘన గౌరవం.



**ప్రజావినికిడి,(షాద్‌నగర్):** నియోజకవర్గ పరిధిలో బెడ బుడగ జంగం సంఘం ఆధ్వర్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో 13 మంది విజయం సాధించిన వార్డు సభ్యులు, ఉపసర్పంచ్‌లకు ఘన సత్కార కార్యక్రమాన్ని స్థానిక దేవి గ్రాండ్ హోటల్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంఘం షాద్‌నగర్ నియోజకవర్గ అధ్యక్షుడు తూర్పాటి వెంకటేష్ అధ్యక్షత వహించగా, ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కళ్లెం శ్రీనివాస్,రాష్ట్ర నాయకులు సదుల ఆంజనేయులు, సదుల బాలకృష్ణ,వానరసి యాదయ్య, రాష్ట యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ కళ్లెం మల్లేష్, ఆల్ఇండియా బీబీజే అధికార ప్రతినిధి తూర్పాటి మొగులయ్య హాజరయ్యారు. అనంతరం షాద్ నగర్ నియోజకవర్గ వ్యాప్తంగా గెలుపొందిన12 మంది వార్డు సభ్యులు,1 ఉప సర్పంచ్ మోత్కుల గూడ వానరాసి నరసింహులు,12 మంది వార్డు సభ్యులు వానరసి స్వామి,మోటం కుమార్,సదుల మమత బాబు,సదుల ఉమాదేవి శ్రీశైలం, వానరాశి లక్ష్మమ్మ నర్సింహులు,సదుల యాదమ్మ,సదుల లక్ష్మమ్మ ముత్యాలు ,కళ్లెం వెంకటయ్య,మిర్యాల నీలమ్మ సోమయ్య, తూర్పాటి మల్లేష్, సిరిగిరి వెంకటయ్య, తూర్పాటి జంగమ్మ, వనరాసి నర్సింలు వారికి పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా బేడ బుడగ జంగం హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కళ్లెం శ్రీనివాస్ మాట్లాడుతూ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శిరత రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్ల వల్లే నేడు మన సమాజానికి ఈ పదవులు దక్కుతున్నాయని స్పష్టం చేశారు. ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని రాజకీయంగా ఎదగాలని,ప్రజలకు నిజమైన సేవలు అందిస్తూ ప్రజల మనసులు గెలుచుకోవాలని సూచించారు. భవిష్యత్తులో ఇంకా ఉన్నత పదవులను అధిరోహించి సామాజిక సేవల్లో ముందుండాలని ఆకాంక్షించారు. సంఘం సభ్యులకు ఎలాంటి అన్యాయం జరిగినా,సమస్యలు ఎదురైనా ఐక్యంగా పోరాడేందుకు బెడ బుడగ జంగం సంఘం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని,ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే ప్రయత్నాలను ఉపేక్షించబోమని హెచ్చరించారు. తాలూకా బేడ బుడగ జంగం సంఘం అధ్యక్షుడు తూర్పాటి వెంకటేష్ మాట్లాడుతూ, రాజకీయంగా ఎలాంటి ఒత్తిడులు ఎదురైనా సంఘానికి సమాచారం ఇవ్వాలని,తమ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందిస్తామని భరోసా ఇచ్చారు. సంఘమే తమకు రక్షణ కవచమని,సభ్యుల సమస్యల పరిష్కారంలో ముందుండి పోరాడతామని తెలిపారు. ప్రజలిచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,తమ పాలనతో ప్రజల హృదయాలను గెలుచుకోవాలని సూచించారు. బండారి శతకం రచయిత సదుల ఆంజనేయులు మాట్లాడుతూ,జీవితంలో వచ్చిన ప్రతి అవకాశాన్ని అందిపుచ్చుకోవాలని, ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేలా పాలన సాగించాలని ఆకాంక్షిస్తూ విజేతలకు హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. సంఘం సలహాదారుడు యాదయ్య మాట్లాడుతూ. రాబోయే జడ్పిటిసి,ఎంపిటిసి ఎన్నికల్లో రిజర్వేషన్లు వస్తే ప్రతి ఒక్కరూ దాన్ని వినియోగించుకొని మన సత్తాను చాటాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో తాలూకా బేడ బుడగ జంగం సంఘం నాయకులు ముత్యాలు,వానరాసి జగన్,మహిళా నాయకులు సక్కుబాయి,తాలూకా యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# కరుణామయుడి జన్మదినం...

### ప్రపంచవ్యాప్తంగా వందల కోట్ల మందికి సంబరం.

**డిసెంబర్24ప్రజావినికిడి:**
పవిత్రస్థలాల్లో ప్రార్థనలు, మంద్రంగా వినిపించే చర్చి గంటలు, దేదీప్యమానంగా వెలిగే కొవ్వొత్తులూ, ఇంటింటా మెరిసే నక్షత్రకాంతులు, విద్యుద్దీపాలంకరణలు, చవులూరించే ప్లమ్ కేకులూ పుడ్డింగులు, వెలుగుజిలుగుల ఫర్ చెట్లూ, వాటి చెంతనే కానుకల్ని పంచే శాంటా క్లాజ్... క్రిస్మస్ పండగంటేనే ఆనందోత్సాహాలు మేళవించిన అతి పెద్ద ఉత్సవం!

### క్రిస్మస్ పండుగ!

యేసుక్రీస్తు పుట్టినరోజే క్రిస్మస్ పండగ అని ఆ రోజున ప్రపంచవ్యాప్తంగా వేడుకలు చేసుకుంటారని తెలిసిందే. కానీ ఈ పండుగకి మూలం పూర్వం రోమన్లు జరుపుకునే 'సాటర్నాలియా' పండుగ. చలికి కాంతిని కోల్పోయిన సూర్యుడిని మళ్లీ బలం పుంజుకుని రమ్మని వేడుకుంటూ ఆ రోజునే పండగ చేసుకునేవారట. క్రీ.శ.350వ సంవత్సరంలో రోమ్ బిషప్ అయిన పోప్ జూలియస్ డిసెంబర్ 25ని క్రిస్మస్ పర్వదినంగా ప్రకటించాడు. ఆ రోజు నుంచి ఈ వేడుకలను జనవరి 5 వరకూ అంటే 12 రోజులపాటు జరుపుకుంటే, జులియన్ క్యాలెండర్‌ను అనుసరించే దేశాల్లో మాత్రం జనవరి 7 నుంచి 19 వరకూ పండుగ చేసుకుంటారు. నిజానికి జీసస్ జన్మదినం గురించి బైబిల్లో కచ్చితమైన సమాచారం లేదు. కానీ క్రైస్తవులంతా ఈరోజును పవిత్రమైనదిగా భావించి ఇంట్లో క్రిస్మస్ ట్రీని అలంకరించడం, కేరల్స్ పాడటం, చర్చిలకు వెళ్లి బైబిల్ చదవడంతోపాటు బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటూ ఆనందంగా గడుపుతారు. ఆ రోజున దేవుడి రూపాలైన పిల్లలకు కానుకలు ఇవ్వడం మంచిదిగా భావిస్తారు. అందుకే 'కానుకలు లేందే క్రిస్మస్ లేదు' అంటారు.



### ఎక్కడెక్కడ..!

క్రిస్మస్‌ను అందరికన్నా బాగా ఫిలిప్పీన్స్ వాసులు సుమారు నాలుగు నెలలపాటు జరుపుకుంటారు. సెప్టెంబరు ఒకటిన మొదలైన వేడుకలు జనవరి 6న ఎపిఫనీ (బాల ఏసుని చూసేందుకు ముగ్గురు తూర్పుదేశపు జ్ఞానులు కానుకలు మూట కట్టుకుని, ప్రకాశిస్తున్న నక్షత్రాన్ని చూస్తూ బెత్లహాంకి చేరుకునే రోజు) వరకూ కొనసాగుతాయి. బ్రిటన్ వాళ్లకి టర్కీ (గిన్నెకోడి) లేకుండా క్రిస్మస్ పూర్తి కాదు. ఆ కోడి కూరని తినేసి అందులో వై ఆకారంలో ఉండే విష్బన్‌ను బయటకు తీసి, దాన్ని అటొకరూ ఇటొకరూ పట్టుకుని గట్టిగా లాగితే, అది విరిగి ఎవరి చేతిలోకి పెద్ద ఎముక వస్తే వాళ్ల కోరికలు తీరతాయన్నది వాళ్ల నమ్మకమం. బెత్లహాం నగరానికి చేరుకున్న క్రీస్తు తల్లితండ్రులు కాసింత చోటుకోసం ప్రతి గడపా తొక్కి ఎవరూ ఆశ్రయం ఇవ్వకపోవడంతో చివరకు పశువుల కొట్టంలో తలదాచుకున్న దృశ్యాన్ని చూడాలంటే మెక్సికోకి వెళ్లాల్సిందే. ఆ రోజున వాళ్లు బృందాలుగా ఏర్పడి ఇళ్లిల్లు తిరుగుతారు. బొలీవియాలో అర్ధరాత్రివేళ కోడిపుంజులను తీసుకొచ్చి అరిపిస్తారు. క్రీస్తు జననం ప్రపంచానికి మొదటగా తెలిసింది కోడికూత వల్లేనన్నది వాళ్ల నమ్మకం. ఇలా ఒక్కోచోట ఒక్కో రకమైన సంప్రదాయాన్ని పాటిస్తూ జరుపుకునే వేడుకే క్రిస్మస్.

**పవిత్రగ్రంథం :** క్రైస్తవులు బైబిల్ పఠనంతోనే క్రీస్తుని ప్రార్థిస్తారు. పరిశుద్ధాత్మకు ప్రతినిధులుగా చెప్పే 40 మంది రచయితలు బైబిల్ సృష్టికర్తలు. ఇది మొత్తం 66 పుస్తకాలుగా ఉంటుంది. అందులో 39 పుస్తకాలను ఓల్డ్ టెస్టమెంట్ అనీ 27 పుస్తకాలను న్యూ టెస్టమెంట్ అని అంటారు. మొదటి ఐదు పుస్తకాలను మోజెస్ రాశాడు. అందుకే ఆయన్ని బైబిల్‌కి ఆద్యుడుగా పేర్కొంటారు. క్రీ.పూ.1450 నుంచి క్రీ.శ.100 సంవత్సరం వరకు... అంటే జీసస్ పుట్టి కనుమూసి మళ్లీ పునర్జీవించేవరకు ఇందులో ఉంటుంది. ముద్రణ యంత్రం కనుగొన్నాక అచ్చయిన తొలి గ్రంథం బైబిలే. ప్రపంచవ్యాప్తంగా వెయ్యికి పైగా భాషల్లోకి అనువదించబడి, నిమిషానికి 50 పుస్తకాల చొప్పున అమ్ముడుపోవడంతోపాటు అత్యధికంగా దొంగిలించబడే గ్రంథం కూడా ఇదే!

### క్రిస్మస్ చెట్టు!

క్రిస్మస్‌కి మారుపేరు అనేంతగా క్రిస్మస్ ట్రీ (ఫర్ లేదా పైన్ చెట్టు) రూపం స్థిరపడిపోయింది. చిన్నదో పెద్దదో ఓ చెట్టుని అలంకరించే సంప్రదాయం అంతటా వేళ్లూనుకుంది. అయితే మంచుతో మోడుబారిన చెట్లన్నీ మళ్లీ వసంతంలో చిగురిస్తాయన్నది స్ఫురించేలా ఇంట్లో పచ్చని చెట్టుని పెట్టడం ప్రాచీన ఈజిప్షియన్లూ, రోమన్ల కాలం నుంచి ఉంది. మొదట్లో క్రిస్మస్ చెట్టుని ఆడమ్, ఈవ్లకు గుర్తుగా ఆపిల్స్‌తోనే అలంకరించేవారు.

# ఇన్సిడెంట్ ఫ్రీ ఇయర్

## మంచి వాతావరణంలో వేడుకలు:సీపీ సుధీర్ బాబు ఐపీఎస్..

### డ్రగ్స్ వినియోగం మీద ఉక్కు పాదం.. -మైనర్లకు మద్యం అమ్మితే కఠిన చర్యలు..

### నూతన సంవత్సర వేడుకల్లో ఔట్ డోర్ ఈవెంట్లలో డీజే కు అనుమతి లేదు..





**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):**
నూతన సంవత్సర వేడుకల సందర్భంగా రాచకొండ పరిధిలో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా తీసుకోవాల్సిన భద్రతా చర్యల గురించి ఈ రోజు రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు ఐపీఎస్ రాచకొండ పరిధిలోని పబ్ లు,బార్లు, రెస్టారెంట్స్,ఫామ్ హౌస్ లు,వైన్ షాపులు,ఈవెంట్ ఆర్గనైజేషన్ నిర్వాహకులతో సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రాచకొండ పరిధిలోని డీసీపీలు,అడిషనల్ డీసీపీలు,అన్ని పోలీస్ స్టేషన్ల ఇన్స్పెక్టర్లు కూడా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ మాట్లాడుతూ, ఇన్సిడెంట్ ఫ్రీ న్యూ ఇయర్ గా జరుపుకోవాలని కోరుకుంటున్నాను. ఆరోజు ఒక్క యాక్సిడెంట్ కూడా జరగకూడదు..ఏ ప్రాణం పోగుడదు, భూమి పై రక్తం చిందకూడదనీ కోరుకుంటున్న.

నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ప్రజలందరూ బాధ్యతాయుతంగా సహకరించాలని కోరారు.ఈ వేడుకలలో ప్రజలు,యువత ఎంతో ఉత్సాహంగా పాల్గొంటారని,కాబట్టి శాంతి భద్రతల సమస్య రాకుండా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.ట్రాఫిక్, ఎస్ఓటి,షి టీమ్స్, పెట్రోలింగ్ వంటి పోలీసు బృందాలు వేడుకల సందర్భంగా ఎటువంటి అవాంచనీయ సంఘటనలు,నేరాలు జరగకుండా విధుల్లో ఉంటారని పేర్కొన్నారు.

ఔట్ డోర్ కార్యక్రమాలు జరిగే చోట డీజే బాక్సులకు అనుమతి లేదని, ఎటువంటి బాణసంచా కాల్చడానికి వీల్లేదని, పరిమితికి మించి ఈవెంట్ లోకి ప్రేక్షకులను అనుమతించకూడదని పేర్కొన్నారు. మహిళలపై ఎటువంటి వేధింపులు జరగకుండా నిరోధించడానికి తమ షి టీమ్ బృందాలు విధుల్లో ఉంటారని పేర్కొన్నారు.న్యూ ఇయర్ వేడుకల్లో డ్రగ్స్ వినియోగాన్ని అరికట్టడానికి తమ బృందాలు తనిఖీలు చేస్తారని,నిషేధిత డ్రగ్స్ సరఫరా చేసే ముఠాల మీద ఉక్కుపాదం మోపుతున్నామని ఈ సంధర్భంగా కమిషనర్ పేర్కొన్నారు.

పబ్ లు,బార్లు,వైన్ షాపులు నిర్దేశిత సమయం లోపు మూసి వేయాలని, మైనర్ యువతకు మద్యం అమ్మే దుకాణాలపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. వాహనాల పార్కింగ్ కు సరైన ఏర్పాట్లు చేయాలని,షాపులు, పబ్ లు,రెస్టారెంట్ ల పరిసరాల్లో సీసీటీవీ లు ఖచ్చితంగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.నగర శివార్లలో ఉండే ఫామ్ హౌస్ లలో ఏర్పాటు చేసే కార్యక్రమాలు కూడా నిబంధనలకు లోబడి ఉండాలని, ఎటువంటి డ్రగ్స్ వినియోగం జరగకూడదని, మహిళలతో అసభ్యకర డాన్స్ ప్రోగ్రామ్స్ నిర్వహించకూడదని పేర్కొన్నారు.

రోడ్ల మీద ట్రాఫిక్ ఇబ్బందులు రాకుండా ట్రాఫిక్ సిబ్బంది జాగ్రత్తలు తీసుకోవాలని,డ్రంకెన్ డ్రైవింగ్ పరీక్షలు కట్టుదిట్టంగా అమలు చేయాలని సూచించారు.మైనర్లకు వాహనాలు ఇచ్చే వాహన యజమానుల మీద కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అర్ధరాత్రి యువకులు నిర్లక్ష్యంగా అధిక వేగంతో వాహనాలు నడపకుండా ఎటువంటి బైక్ రేసులు చేయకుండా ఉండేందుకు నిర్దేశిత సమయం పాటు తాత్కాలికంగా ఫ్లై ఓవర్ లను మూసివేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మహేశ్వరం డీసీపీ నారాయణ రెడ్డి ఐపీఎస్,ఎల్ బి నగర్ డీసీపీ అనురాధ ఐపిఎస్, మల్కాజిగిరి డీసీపీ సీహెచ్ శ్రీధర్ ఐపీఎస్,యాదాద్రి డీసీపీ ఆకాంక్ష్ యాదవ్ ఐపిఎస్,ఎస్ఓటి డీసీపీ రమణ రెడ్డి,డీసీపీ అడ్మిన్ ఇందిర,ఎస్బి డీసీపీ జి. నరసింహారెడ్డి,విమెన్ సేఫ్టీ డీసీపీ ఉషా రాణి, ట్రాఫిక్ డీసీపీ శ్రీనివాస్, రోడ్ సేఫ్టీ డీసీపీ మనోహర్,డీసీపీ హెడ్ క్వార్టర్ శ్యామ్ సుందర్,ఇతర అధికారులు పాల్గొన్నారు.

## బి.యన్.రెడ్డి నగర్ డివిజన్‌లో అభివృద్ధి పనులకు శ్రీకారం



**ప్రజావినికిడి, (ఎల్బీనగర్):**బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో పద్మావతి కాలనీలో రూ.22 లక్షల వ్యయంతో చేపడుతున్న సీసీ రోడ్ పనులు, అలాగే సాహెబ్ నగర్ పటేల్ గూడ గ్రామంలో రూ.22 లక్షలతో మరమ్మతులు చేపడుతున్న సంక్షేమ సంఘం భవనం నిర్మాణ పనులను ఈ రోజు బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ శ్రీ మొద్దు లచ్చి రెడ్డి గారు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.
ఈ సందర్భంగా కార్పొరేటర్ గారు మాట్లాడుతూ, డివిజన్ పరిధిలోని ప్రతి కాలనీని దశలవారీగా అభివృద్ధి చేస్తున్నామని, త్వరలోనే అన్ని కాలనీల్లో మౌలిక వసతుల అభివృద్ధి ప్రజా సమస్యల పరిష్కారానికి మరిన్ని చర్యలు చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలోపద్మావతి కాలనీ అధ్యక్షులు రాజు గౌడ్,పటేల్ గూడ గ్రామ అధ్యక్షులు బోడ శేఖర్ ఆనంద్,అనంత వేణి కాలనీ అధ్యక్షులు అశోక్,పద్మావతి కాలనీ ప్రధాన కార్యదర్శి కిషన్,ప్రధాన కార్యదర్శి బోడ ధశరథ,ఉప్పల బాబు, కొంగర జంగయ్య, ట్రెజరర్ జెనిగె అశ్విన్ కుమార్,జెనిగె నరసింహ,బోడ అంజయ్య,జెనిగె మొగిలే,కొంగరి అంజయ్య మరియు పార్టీ డివిజన్ ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి,నాయకులు ప్రభాకర్ యాదవ్, బీజేవైఎం అధ్యక్షులు సురేష్ కుమార్ మరియు ఇతర ప్రజాప్రతినిధులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## డెక్కా కిషోర్ బాబు (ఐపీఎస్)ని మర్యాదపూర్వకంగా కలిసిన రవీందర్ జంగాల

**ప్రజావినికిడి,(హైదరాబాద్):** గుల్బర్గా పోలీస్ కమిషనర్- కర్ణాటక,ఎస్ ఆర్ బోస్ అడ్వకేట్ మిత్రుడు డెక్కా కిషోర్ బాబు (ఐపిఎస్ )గ్రామ స్వరాజ్ అధ్యక్షులు రవీందర్ జంగాల బుధవారం నాడు మర్యాద పూర్వకంగా కలిశారు. చర్చ లో బాగంగా గ్రామ అభివృద్ధి సమస్యలు, విద్యా వైద్య రంగాలపైన లోతైన చర్చ జరిగింది.



## ఎలికట్ట గ్రామ నూతన సర్పంచ్ వాకిటి నవకిరణి,ఉప సర్పంచ్ జి.అభినవ్

### భేటీ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ తేజస్విని



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**ఫరూక్ నగర్ మండల ఎల్లికట్ట గ్రామ పంచాయతీ నూతన సర్పంచిగా ఎన్నికైన వాకిటి నవకిరణి,ఉప సర్పంచ్ జి అభినవ్, పంచాయతీ సెక్రెటరీ తేజస్విని జిల్లా పంచాయతీ అధికారి సురేష్ మోహన్ ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. నూతనంగా ఎన్నికైన అనంతరం జిల్లా పంచాయతీ అధికారిని కలుసుకున్న సర్పంచ్ మరియు ఉప సర్పంచ్ లు,పంచాయతీ సెక్రెటరీ ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించి పుష్పగుచ్ఛంతో సత్కరించారు.ఈ సందర్భంగా జిల్లా పంచాయతీ అధికారి సురేష్ మోహన్ తన పరిధిలో ఎలికట్ట గ్రామపంచాయతీకి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందజేస్తానని, అభివృద్ధి పథకాల అమల్లో పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని గ్రామపంచాయతీ అభివృద్ధిలో,ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందే విధంగా చూడాలని, గ్రామపంచాయతీ అభివృద్ధి కొరకై వచ్చే నిధులలో ఎల్లప్పుడూ తన సహాయ సహకారాలతో నిధులు సక్రమంగా గ్రామ పంచాయతీకి అందేటట్లు చూస్తానని నూతనంగా ఎన్నికైన సర్పంచ్ ఉప సర్పంచ్ లను అభినందించారు.

## జిహెచ్ఎంసి కమిషనర్ ను కలిసి వినతి పత్రం అందజేసిన శంషాబాద్ జేఏసీ నాయకులు

### శంషాబాద్ ను ప్రత్యేక జోన్ గా ఏర్పాటు చేయాలని జిహెచ్ఎంసి కమిషనర్ కు వినతి పత్రం




**ప్రజావినికిడి, (శంషాబాద్):డిసెంబర్ 24:** శంషాబాద్ జేఏసీ నాయకులు హైదరాబాద్ జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వి కర్ణన్ ని కలిసి వినతి పత్రం అందజేశారు. శంషాబాద్ ని ప్రత్యేక జోన్ గా ఏర్పాటు చేయాలని వినతి పత్రం అందజేశారు. శంషాబాద్ ని చార్మినార్ లో కలపటం వలన ప్రజలకు కలిగే ఇబ్బందులను కమిషనర్ కి వివరించారు.దీనికి బదులుగా జిహెచ్ఎంసి కమిషనర్ పరిశీలించి తగిన పరిష్కారం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు కొనమొల్ల శ్రీనివాస్, దేవరపల్లి బుచ్చిరెడ్డి, రాచమల్ల జయసింహ, పవిత్ర సాగర్,రమేష్ రాథోడ్,రాచమల్ల వర్ధన్,పెదిరిపాటి మురళి,గుంటి చరణ్, విటల్ గౌడ్,అరవింద్, శేఖర్,మనీష్,రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

# శంషాబాద్‌కు ప్రత్యేక జోన్ హోదా ఇవ్వాలి

### చార్మినార్ జోన్‌లో విలీనానికి వ్యతిరేకంగా సీపీఐ డిమాండ్

### రాష్ట్రవ్యాప్త ఆందోళనలు ప్రభుత్వానికి సీపీఐ నేతల హెచ్చరిక

### నాలుగు డివిజన్లతో ప్రత్యేక కార్పొరేషన్ జోన్ అవసరం

### మీడియా సమావేశంలో నర్ర గిరి,ప్రభు ముదిరాజ్ స్పష్టం



**ప్రజావినికిడి, (శంషాబాద్):డిసెంబర్ 24,**ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందిన శంషాబాద్‌ను చార్మినార్ జోన్‌లో విలీనం చేయడం అన్యాయమని, వెంటనే నాలుగు డివిజన్లతో ప్రత్యేక కార్పొరేషన్ జోన్‌గా ఏర్పాటు చేయాలని సీపీఐ పార్టీ నేతలు డిమాండ్ చేశారు. ఈ డిమాండ్‌ను ప్రభుత్వం పట్టించుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. బుధవారం శంషాబాద్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రాచమల్ల యాదగిరి,మండల కార్యదర్శి నర్ర గిరి, భవన నిర్మాణ కార్మిక సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు అన్నెపు ప్రభు ముదిరాజ్ పాల్గొని మాట్లాడారు.నాలుగు డివిజన్లతో ప్రత్యేక జోన్ అవసరం..నర్ర గిరి ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి నర్ర గిరి మాట్లాడుతూ,శంషాబాద్ మండలంలో అంతర్జాతీయ విమానాశ్రయం,రైల్వే స్టేషన్,ప్రధాన వాణిజ్య కేంద్రాలు,అన్ని రకాల మౌలిక సదుపాయాలు ఉన్నాయి. ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన ఈ ప్రాంతాన్ని చార్మినార్ జోన్‌లో కలపడం న్యాయమా? అని ప్రశ్నించారు.స్థానిక ప్రజలకు న్యాయం జరగాలంటే శంషాబాద్‌ను నాలుగు డివిజన్లతో ప్రత్యేక కార్పొరేషన్ జోన్‌గా ఏర్పాటు చేయాల్సిందే" అని స్పష్టం చేశారు.ప్రజల అవసరాలను ప్రభుత్వం విస్మరిస్తోంది..ప్రభు ముదిరాజ్,భవన నిర్మాణ కార్మిక సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు అన్నెపు ప్రభు ముదిరాజ్ మాట్లాడుతూ,"శంషాబాద్ ప్రాంతంలో వేలాది మంది కార్మికులు,సామాన్య ప్రజలు నివసిస్తున్నారు. ప్రత్యేక జోన్ హోదా లేకపోవడం వల్ల అభివృద్ధి కుంటుపడుతోంది. ప్రభుత్వం ఈ ప్రాంతాన్ని నిర్లక్ష్యం చేయడం తగదు" అని అన్నారు.ప్రత్యేక జోన్ హోదా వెంటనే కల్పించకపోతే కార్మిక సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

# యూనియన్ పేరు తప్పుగా వాడితే చర్యలు తప్పవు..

## టిడబ్ల్యూజెఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గణేష్, సైదులు హెచ్చరిక..

### సంఘం పేరుపై చలామణి అవుతున్న నకిలీలకు హెచ్చరిక..



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) సంఘం పేరును తమ వ్యక్తిగత ప్రతిష్ట కోసం వాడుకొని అక్రమాలకు పాల్పడితే సహించేది లేదని రంగారెడ్డి జిల్లా టిడబ్ల్యూజేఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు గణేష్ శేరీబాయి,మైల సైదులు హెచ్చరించారు. బుధవారం షాద్ నగర్ లో టి డబ్ల్యూ ఎఫ్ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు రాఘవేందర్ గౌడ్, నరేష్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఒక అత్యవసర సమావేశం సందర్భంగా వారు మాట్లాడుతూ, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) జర్నలిస్టుల సంఘం పేరును తప్పుగా వాడుకుంటున్నారని ఇది సరైన పద్ధతి కాదని వారు హితవు పలికారు. కొందరు టీడబ్ల్యూజెఎఫ్ రంగారెడ్డి జిల్లా వ్యవస్థాపక అధ్యక్షుడి పేరుతో చలామణి అవుతున్నారని ఇది సమంజసం కాదని ఇది అక్రమమని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2007లో ఏపీడబ్ల్యూజేఎఫ్ పేరుతో సంస్థను నిబంధనలకు లోబడి సంఘం స్థాపించడం జరిగిందన్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర విభజన కంటే ముందే 2013లోనే తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) ఏలాంటి వివాదాలు లేకుండా సంఘం కొనసాగుతుందని గుర్తు చేశారు. అయితే ఈ మధ్య కొందరు టిడబ్ల్యూజెఎఫ్ రంగారెడ్డి జిల్లా వ్యవస్థాపక అధ్యక్షుడి పేరుతో చలామణి అవుతు సంఘాన్ని తప్పుదోవ పట్టించే విధంగా జిల్లాలో ప్రయత్నం చేస్తున్నారని పేర్కొన్నారు. సంఘం పేరును అప్రతిష్ట పాలు చేసేందుకు కొందరు కుట్ర పన్నుతున్నారని ఇలాంటి చర్యలకు చట్టపరంగా చర్యలు ఎదుర్కోక తప్పదని హెచ్చరించారు. ఏనాడో స్థాపించిన యూనియన్ ను రంగారెడ్డి జిల్లాలో తామే స్థాపించినట్లుగా కొందరు చలామణి కావడం సరికాదని పేర్కొన్నారు. యూనియన్ పేరుతో "సంఘ, సమాజ వ్యతిరేక" కార్యకలాపాలు చేపడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని పద్ధతి మార్చుకోకపోతే చర్యలు చేపట్టాల్సి ఉంటుందని హెచ్చరించారు. రంగారెడ్డి జిల్లాలో ఇటీవల టీడబ్ల్యూజేఎఫ్ నూతన జిల్లా కార్యవర్గాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర సమాచార శాఖ మంత్రి శ్రీధర్ బాబు,జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు రంగారెడ్డి జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి, రంగారెడ్డి జిల్లా జర్నలిస్టులు అదేవిధంగా ఆయా పార్టీల నాయకులను కూడా ఆహ్వానించడం జరిగిందన్నారు. ఒక క్రమపద్ధతిలో ఏర్పాటుచేసిన సంఘానికి వ్యతిరేకంగా కొందరు తప్పుదోవ పట్టించే విధంగా రంగారెడ్డి జిల్లా వ్యవస్థాపక అధ్యక్షులుగా చలామణి అవుతున్న నకిలీ పద్ధతి మార్చుకోకపోతే జర్నలిస్టులు కోరుకునే ప్రసక్తేలేదని హెచ్చరించారు.

# పాలమూరురంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుపై

## మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి కీలక సమావేశం..





**ప్రజావినికిడి,(రంగారెడ్డి):**
మహేశ్వరం నియోజకవర్గంలోని జిహెచ్ఎంసి మీర్పేట్ సామ యాదిరెడ్డి గార్డెన్లో పాలమూరురంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టు అంశంపై రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల ముఖ్య నేతలతో కీలక నేతలు ఈ సమావేశంలో పాల్గొన్నారు.ఈ సమావేశంలో రంగారెడ్డి జిల్లా మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు జైపాల్ యాదవ్, హరీశ్వర్ రెడ్డి, మెతుకు ఆనంద్, పైలెట్ రోహిత్ రెడ్డి, ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, సీనియర్ నాయకులు క్యామ మల్లేష్, రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి చేసిన ముఖ్య వ్యాఖ్యలు పాలమూరురంగారెడ్డి ప్రాజెక్టుపై తొలిసారిగా రంగారెడ్డి,వికారాబాద్ జిల్లాల ముఖ్య నేతలతో సమావేశం నిర్వహించాం.పాలమూరు ప్రాజెక్టుపై కేసీఆర్ చెప్పిన వాస్తవాలను పక్కన పెట్టి కాంగ్రెస్ మంత్రులు తప్పుడు ప్రచారం చేస్తున్నారు.ప్రజలకు వాస్తవాలు తెలియజేయాలనే ఉద్దేశంతో ఈ సమావేశం ఏర్పాటు చేశాం.గత రెండు సంవత్సరాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం పాలమూరు ప్రాజెక్టును పూర్తిగా నిర్లక్ష్యం చేసింది.90 శాతం పనులు పూర్తయినా మిగిలిన 10 శాతం పనులను ఎందుకు పూర్తి చేయడం లేదో ప్రభుత్వం సమాధానం చెప్పాలి.పాలమూరు ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం శీతకన్ను వేసి,కనీసం చర్చ కూడా చేయలేదు."పాలమూరు బిడ్డ"నని చెప్పుకునే సీఎం రేవంత్ రెడ్డి పాలమూరు ప్రజలకు తీవ్ర అన్యాయం చేస్తున్నారు.తెలంగాణ రైతులకు సాగునీరు అందించాలనే లక్ష్యంతో కేసీఆర్ ప్రభుత్వం రెండు అతిపెద్ద ప్రాజెక్టులు ప్రారంభించింది. కాళేశ్వరం, పాలమూరు.కాళేశ్వరం ప్రాజెక్టు కేసుల కారణంగా ఆలస్యం జరిగింది, లేకుంటే ఎప్పుడో పూర్తయ్యేది.అన్ని కేసులు కొట్టివేసిన తర్వాత 30 వేల కోట్ల రూపాయలతో కేసీఆర్ పాలమూరు పనులకు శంకుస్థాపన చేశారు.27 వేల కోట్లతో రిజర్వాయర్ల పనులు పూర్తయ్యాయి.ఇంకా రెండు కిలోమీటర్ల కాలువ తవ్వితే నీళ్లు వస్తాయని మాజీ మంత్రి హరీష్ రావు స్పష్టం చేసినా ప్రభుత్వం పట్టించుకోలేదు.పాలమూరు ప్రాజెక్టు పూర్తైతే 7 నియోజకవర్గాలకు సాగునీరు అందేలా ప్రణాళిక రూపొందించాం.కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు రూపాయి కూడా కేటాయించలేదు,తట్ట మట్టి కూడా తీయలేదు.45 టీఎంసీలు సరిపోతాయని మంత్రి ఉత్తమ్ ఎందుకు లేఖ రాశారో ప్రజలకు చెప్పాలి.గత 10 ఏళ్లలో కేసీఆర్ రైతులకు ఉచిత కరెంట్,ప్రాజెక్టులు, రిజర్వాయర్ల ద్వారా సాగునీరు అందించారు.కేసీఆర్‌ను విమర్శించడమే కాదు, ముందుగా మిగిలిన పనులు పూర్తి చేయాలి.కాళేశ్వరం ప్రాజెక్టుకు మరమ్మతులు చేయకుండా కూలిపోవాలని సీఎం రేవంత్ రెడ్డి చూస్తున్నారు.సీఎం తన సొంత నియోజకవర్గానికి మాత్రమే నీళ్లు తీసుకెళ్లాలని చూస్తున్నారా? మిగతా నియోజకవర్గాలకు నీళ్లు అవసరం లేదా అని ఘాటుగా స్పందించారు.ఈ అంశంపై కేసిఆర్ అధ్యక్షతన మా కార్యచరణ కొనసాగుతుందని తెలిపారు.

# కొత్తపేటలో స్రావ్స్ క్లౌడ్ కిచెన్ ప్రారంభం






**కొత్తపేట,24 డిసెంబర్, (ప్రజా వినికిడి) :**
కొత్తపేట నాగోల్ రోడ్ లో ,నయారా పెట్రోల్ పంప్ ఎదురుగా,ఎస్‌బీఐ కాలనీ రోడ్ నెం.3 వద్ద నూతనంగా ప్రారంభమైన స్రావ్స్ క్లౌడ్ కిచెన్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి స్థానిక కార్పొరేటర్ నాయకోటి పవన్ కుమార్, బొగ్గారపు వరుణ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ నాయకోటి పవన్ కుమార్ మాట్లాడుతూ, యువత స్వయం ఉపాధి దిశగా ముందుకు రావడం అభినందనీయమని తెలిపారు. ప్రజలకు ఆరోగ్యకరమైన ఆహారం అందించే విధంగా స్రావ్స్ క్లౌడ్ కిచెన్లు పనిచేయాలని సూచించారు. స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరగడం నగర అభివృద్ధికి దోహదపడుతుందని అన్నారు.అనంతరం స్రావ్స్ క్లౌడ్ కిచెన్ నిర్వాహకుడు తోట మహేందర్ యాదవ్‌ను అభినందించారు.హెల్తీ ఫుడ్ గుడ్ టేస్ట్ లక్ష్యంతో ప్రజల ఆదరణ పొందాలని శుభాకాంక్షలు తెలిపారు.తోట మహేందర్ యాదవ్ మాట్లాడుతూ బగారా బాస్మతి రైస్,మటన్ కర్రీ, చికెన్ కర్రీ, ఫిష్ ఫ్రై,బోటి కర్రీ,చేపల పులుసు,నాన్‌వెజ్ కర్రీలు,ఫ్రైస్,చపాతి, రుమాలి రోటీలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. సామాన్య ప్రజలకు రుచికరమైన వంటలను సరసమైన ధరలకు అందిస్తున్నామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో కొత్తపేట డివిజన్ బీజేపీ అధ్యక్షుడు మంచి రాజేష్ కుమార్, మారుతి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు కృష్ణమూర్తి, రంగారెడ్డి అర్బన్ జిల్లా కార్యదర్శి వగ్గుల సుందర్ నారాయణ, అశ్విన్ ఠాకూర్, వెంకట్ రెడ్డి,కొత్త తిరుమల్,సాయి పాటిల్,శ్రీకాంత్ యాదవ్,అమర్, కిషోర్,మనోజ్ తదితరులు పాల్గొన్నారు.కాలనీ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఘనంగా నాగోల్ నాయీ బ్రాహ్మణ సంఘం


# ఐదవ వార్షికోత్సవ వేడుకలు






**నాగోల్‌బీ ప్రతినిధి, (ప్రజా వినికిడి):**
నాగోల్ నాయీ బ్రాహ్మణ సంఘం ఐదవ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం నాడు తట్టి అన్నారం లో చాలా ఘనంగా జరిగాయి.ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు రాచామల్ల బాలకృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్వతంత్రం వచ్చినప్పటినుండి నాయీ బ్రాహ్మణులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీ వారి మేనిఫెస్టోలో నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని దానికి పాలక మండలి నియమిస్తామని చెప్పడం జరిగింది.చేతివృత్తులకు 10 లక్షల రూపాయల వడ్డీ లేని రుణాలు ఇస్తామని, 50 సంవత్సరాలు దాటిన వారికి పింఛన్ సౌకర్యం ఇస్తామని, మున్సిపల్ కాంప్లెక్స్ లో,పంచాయితీ కాంప్లెక్స్ లో సలూన్లకు ఉచితంగా మడిగలు ఇస్తామని చెప్పడం జరిగిందని తెలిపారు. గడచిన రెండు సంవత్సరాల నుండి నాయీ బ్రాహ్మణులను పట్టించుకోకపోవడం బాధాకరం అని పేర్కొన్నారు.నాయి బ్రాహ్మణ, రజకులకు గత ప్రభుత్వంలో మాజీ సీఎం కెసిఆర్ 250 యూనిట్ల ఉచిత కరెంటు ఇవ్వడం జరిగిందని,వాటి బకాయిలు ఈ ప్రభుత్వం ఇవ్వడం లేదని వెంటనే విడుదల చేసి కరెంటు అధికారుల ఒత్తిడి ల నుండి కాపాడాలి. ముఖ్యంగా గత ఐదు సంవత్సరాల నుండి మా వృత్తిలోకి ఇతర కార్పొరేట్ సంస్థలు, ఇతర వర్గాల వారు వచ్చి మా వృత్తిని నాశనం చేస్తున్నారు. మేము రోడ్డు పాలు అవుతున్నామని, వృత్తిపై మాకు చట్టబద్ధత కల్పించాలి ఇతరులకు మా వృత్తిలోకి రాకుండా ప్రభుత్వ అడ్డుకట్ట వేయాలని డిమాండ్ చేశారు.యాదాద్రి దేవస్థాన కమిటీ మండలి లో నాయి బ్రాహ్మణులకు అవకాశం కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెంబర్తి శ్రీనివాస్, నాగోల్ వార్డ్ అధ్యక్షులు చందు, ప్రధాన కార్యదర్శి ఉదయ్ కుమార్, సీనియర్ నాయకులు దశరథ,ఆనంద్, ఎల్బీనగర్ గౌరవ అధ్యక్షులు ఆమంచి అంజయ్య,రాష్ట్ర ఉపాధ్యక్షులు జంపాల వెంకటేష్,రాచమల్ల జయసింహ,రాష్ట్ర ప్రచార కార్యదర్శి దుబాయ్ నర్సింగ్,టి. శ్రీనివాస్,రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు అన్నందాస్ చంద్రశేఖర్, మోహన్ నగర్ అధ్యక్షులు జానకిరామ్,స్వామి, రాచమల్ల శంకర్, మధు,నరసింహ, అల్కాపురి అధ్యక్షులు రవి,లింగరాజు, ధనరాజ్,కిరణ్, జైపూర్ కాలనీ అధ్యక్షుడు శ్యామల యాదగిరి,యాదగిరి, కువైట్ శీను, చైతన్యపురి అధ్యక్షులు గోల్కొండ అశోక్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు చింతల శ్రీనివాస్,రాష్ట్ర నాయకులు ముత్యాల రాములు, రాష్ట్ర వాయిద్య కళాకారుల సంఘం అధ్యక్షులు జెమ్మి బాలచందర్, తదితర నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కార్యాలయంలో ఎల్ఓసిని స్వీకరించిన లబ్ధిదారుల కుటుంబ సభ్యులు



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గంలోని చౌదరిగూడ మండల కేంద్రానికి చెందిన కోనేరి శోభారాణి అనారోగ్య సమస్యతో బాధపడుతూ, ఎమ్మెల్సీ నవీన్ రెడ్డిని సంప్రదించగా స్పందించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అత్యవసర వైద్య సహాయార్థం తన సిఫారసు ద్వారా లక్ష పదివేల ఎల్ఓసిని మంజూరు చేయించారు. మంజూరైన ఎల్ఓసిని లబ్ధిదారుల కుటుంబ సభ్యులు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి కార్యాలయంలో స్వీకరించారు.ఈ కార్యక్రమంలో జిల్లెడ్ మాజీ సర్పంచ్ బాబురావు,చింతకుంట తండా మాజీ సర్పంచ్ హరినాయక్,నాయకులు నర్సింగ్ రావు,పాండు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన సర్పంచులకు సమస్యల స్వాగతం..?




**అనంతగిరి : డిసెంబర్24ప్రజావినికిడి:**
సర్పంచ్ బరిలో నిలిచి ప్రజల విశ్వాసాన్ని పొంది విజయం సాధించిన నూతన సర్పంచులు, గ్రామ పాలకులు సోమవారం అధికారికంగా పగ్గాలు చేపట్టారు. ప్రమాణ స్వీకారోత్సవాల సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయాలు పండుగ వాతావరణాన్ని సంతరించుకున్నప్పటికీ, పాలన పరంగా మాత్రం రెండేళ్లుగా పేరుకుపోయిన సమస్యలు నూతన ప్రజాప్రతినిధులకు స్వాగతం పలుకుతున్నాయి.గ్రామాల్లో మౌలిక సదుపాయాల లోపం, తాగునీటి సమస్యలు, అంతర్గత రహదారుల దుస్థితి, పారిశుధ్య లోపాలు వంటి సమస్యలు పరిష్కారం కోసం ఎదురుచూస్తున్నాయి. మరోవైపు పంచాయతీలకు తగిన నిధులు అందకపోవడంతో కొన్ని పనులను కార్యదర్శులు తమ జేబుల నుంచి ఖర్చు చేస్తూ ముందుకు తీసుకెళ్లాల్సిన పరిస్థితి నెలకొన్నదని వారు వాపోతున్నారు.ఇలాంటి పరిస్థితుల్లో నూతనంగా బాధ్యతలు చేపట్టిన ప్రజాప్రతినిధులకు పాలన ఒక పెద్ద సవాలుగా మారింది. ప్రభుత్వ సహకారం, సమయానికి నిధుల విడుదల, అధికారుల సమన్వయంతోనే గ్రామ అభివృద్ధి సాధ్యమవుతుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.ప్రజల ఆకాంక్షలకు తగ్గట్టుగా సమస్యలను ఎదుర్కొని, పరిష్కార దిశగా అడుగులు వేస్తేనే నూతన పాలకవర్గాలకు నిజమైన గుర్తింపు లభిస్తుందన్న అభిప్రాయం గ్రామాల్లో వినిపిస్తోంది.

## విశాఖ ఆఫీస్ అటెండర్‌కు రూ. కోటి ఆస్తులు..

### ఏసీబీ సోదాల్లో షాకింగ్ నిజాలు



విశాఖపట్నం **డిసెంబర్24ప్రజావినికిడి:**
విశాఖపట్నం జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి ఎంత లోతుగా పాతుకుపోయిందో ఏసీబీ (అవినీతి నిరోధక శాఖ) సోదాల్లో బయటపడుతోంది. నవంబర్ నెలలో సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో చేపట్టిన తనిఖీల దర్యాప్తు కొనసాగుతున్న క్రమంలో విస్తుపోయే అంశాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ దర్యాప్తులో భాగంగా నిన్న ఏసీబీ అధికారులు పలువురు ఉద్యోగుల నివాసాల్లో సోదాలు నిర్వహించారు.సూపర్‌బజార్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో అటెండర్‌గా పనిచేస్తున్న ఆనంద్‌కుమార్ ఇంట్లో ఏసీబీ అధికారులు సుమారు రూ. కోటి విలువైన స్థిర, చరాస్తులను గుర్తించి షాక్‌కు గురయ్యారు. ఒక అటెండర్ స్థాయిలో పనిచేసే వ్యక్తి ఇంత భారీ ఆస్తులు ఎలా కూడబెట్టాడనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. అదే కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న సుధారాణి నివాసంలోనూ దాదాపు కోటి రూపాయల విలువైన ఆస్తులకు సంబంధించిన పత్రాలను అధికారులు గుర్తించారు.ఇక సబ్‌రిజిస్ట్రార్ మోహనరావు నివాసంలోనూ స్థిరాస్తులు, చరాస్తులకు సంబంధించిన కీలక డాక్యుమెంట్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ తనిఖీల్లో నగదు, బంగారు ఆభరణాలు, రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన ముఖ్యమైన పత్రాలు లభించడంతో అధికారులు దర్యాప్తును మరింత విస్తృతం చేశారు.

# ఏమిటీ సేవ్ ఆరావళి ఉద్యమం?

న్యూఢిల్లీ,**డిసెంబర్24ప్రజావినికిడి:** ఇప్పటికే ప్రకృతి విధ్వంసం యధేచ్ఛగా సాగుతోంది. దేశంలో ప్రకృతిని రక్షించాలన్న బాధ్యత ప్రభుత్వాలకు లేకుండా పోయింది. యధారాజా తథా ప్రజా అన్నట్లుగా ప్రజలు కూడా ఈ విధ్వంసంలో పాలుపంచుకుంటున్నారు. గ్రామాల్లో చెరువులు, కుంటలు, చిన్నచిన్న గుట్టలు మాయం అవుతున్నాయి. ఇసుకను తోడేస్తున్నారు. అడవులను ధ్వంసం చేస్తున్నారు. దీని ప్రభావంతో వాతావరణ మార్పులు తీవ్రంగా చోటుచేసుకుంటున్నాయి. దీనికతోడు విపరీతమైన ప్లాస్టిక్ ఎక్కడ పడితే అక్కడ గుట్టలుగా పేరుకుపోతోంది.చెరువులు, నదులు, సముద్రాలు కలుషితం అవుతున్నా ప్రభుత్వాల్లో చీమకుట్టినట్లుగా కూడా లేదు. దీంతో పర్యావరణంతో పాటు ప్రజల ఆరోగ్యం దెబ్బతింటున్నా కఠిన చర్యలు తీసుకోవడం లేదు. దీనికితోడు ప్రకృతి విధ్వంసం ఆపాల్సిన ప్రభుత్వాలు చోద్యం చూడడమే గాకుండా ప్రృకృతిని విధ్వంసం చేస్తున్నాయి. ఆంధ్రాలో సముద్రతీరంలో ఉన్న మడ అడువులను ధ్వసం చేశార. అలాగే రుషికొండను ధ్వంసం చేసి జగన్ విలాసవంతమైన భవనాలు కట్టుకున్నాడు. కొల్లేరు సరస్సు పూర్తిగా ధ్వంసం అయ్యింది. హైదరాబాద్ లో హుస్సేన్ సాగర్ కాలుష్య కాసారంగా మారింది. ఇవన్నీ కొన్ని మాత్రమే. ఎందరో ఆందోళనలు చేసినా, చిప్కో లాంటి ఉద్యమాలు వచ్చినా కదలిక రాకపోవడం దారుణం కాక మరోటి కాదు. కేరళ విలయం చూసిన తరవాత కూడా ప్రభుత్వాలు కళ్లు తెరవడం లేదు. ఉత్తరాఖండ్ విలయం చూసినా కొండలను విధ్వంసం చేయడం ఆపడం లేదు. తాజాగా ప్రకృతి నిర్మించిన రక్షణ కవచం ఆరావళి పర్వత శ్రేణులనుకూడా విధ్వంసం చేసే కార్యక్రమం మొదలు కావడం ఈ దేశం చేసుకున్న దౌర్భాగ్యం తప్ప మరోటి కాదు. అటవీ, జల, ఖనిజ ఇతర సహజ వనరులను అందిస్తూ.. నాలుగు రాష్ట్రాల సామాజిక, ఆర్థిక ప్రగతికి దోహద పడుతున్న ఆరావళిలోని 90 శాతం ప్రాంతాలకు మైనింగ్, రియల్ ఎస్టేట్ ముప్పు పొంచి వుంది. దేశ రాజధాని ఢిల్లీతోపాటు హర్యానా, రాజస్థాన్, గుజరాత్ వరకూ దాదాపు 700 కిలోమీటర్ల మేర విస్తరించివున్న ఈ పర్వత శ్రేణి థార్ ఎడారి నుంచి వచ్చే ఇసుక, ధూళిని అడ్డుకోవడంలో కీలకమైనవని ఫారెస్ట్ సర్వే ఆఫ్ ఇండియా నివేదిక స్పష్టం చేస్తోంది. యూరోపియన్ దేశాల్లో ప్రకృతిని రక్షించేందుకు పాటుపడుతుంటే, మనం మాత్రం విధ్వంస రచన చేస్తున్నాం. మైనింగ్, రియల్ ఎస్టేట్ వ్యాపారులకు దోచిపెట్టేందుకు కేంద్రం రంగం సిద్ధం చేస్తున్నట్లుగా వస్తున్న వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి.. వందల కోట్ల సంవత్సరాల క్రితం ఆవిర్భవించిన ప్రపంచంలోనే అతి పురాతన మడత పర్వత శ్రేణుల్లో ఒకటైన ఆరావళిని విధ్వంసం చేసుకోవ డమంటే మనదేశాన్ని మనం నాశనం చేసుకోవడమే. కూర్చున్న కొమ్మను నరుక్కోవడమే అవుతుంది. ఇక్కడ ఖనిజాల కోసం పర్వత శ్రేణులను ధ్వంసం చేసే యత్నాలు అడ్డుకోవాల్సిందే. ఇక్కడ తవ్వకాలకు ఆమోదం తెలపడం అంటే పర్యావరణానికి, జీవ కారుణ్యానికే కాదు.. మానవ మనుగడకే ప్రమాదకరంగా




భావించాలి. సామాజిక మాధ్యమ వేదికల్లో ఉత్తరాదిన ప్రారంభమైన 'సేవ్ ఆరావళి క్యాంపెయిన్' రోజురోజుకూ దేశవ్యాప్తంగా విస్తరిస్తోంది. ఉత్తర భారతానికి పచ్చని పరుపులా ఉన్న ఆరావళిని కాపాడాలన్న హ్యాష్ ట్యాగ్‌లతో విద్యావంతులు, మేధావులు, పర్యావరణ వేత్తలు, నిపుణులు ముక్తకంఠంతో నినదిస్తున్నారు. అక్రమ మైనింగ్‌ను ఎలా చట్టబద్ధం చేస్తారని కేంద్రాన్ని నిలదీస్తున్నారు. పీపుల్ ఫర్ ఆరావళీస్' సంస్థ ఇచ్చిన నివేదిక ప్రకారం అనూహ్యంగా పెరిగిన పట్టణీకరణ, ఖనిజాన్వేషణలతో అడవుల్లో ముమ్మరంగా సాగుతున్న తవ్వకాలు, నివాస ప్రాంతాల విస్తరణ వల్ల హర్యానా, రాజస్థాన్‌లోని ఛార్ఖీ దాద్రి, భివాని జిల్లాల్లో పర్వతాలు ధ్వంసమై జీవవైవిధ్యం నాశనమైంది. ఒక్క రాజస్థాన్‌లోనే దాదాపు 25శాతం కొండలు హరించుకు పోయాయని 2018లోనే సుప్రీంకోర్టు నియమించిన కేంద్ర సాధికార సంఘం తేల్చిచెప్పింది. 25 వేలకుపైగా ఎకరాల్లో కొండలు కనుమరుగయ్యాయి. 2011–17 మధ్యలో ఆరావళి శ్రేణుల నుంచి 9.80 లక్షల టన్నుల ఖనిజ వనరులను అక్రమంగా తరలించారనేది కాగ్ నివేదిక తెలిపింది. మైనింగ్, రియల్ ఎస్టేట్ అక్రమాలపై నాలుగు వేలకుపైగా కేసులు న్యాయస్థానాల్లో మూలుగున్నాయి. హర్యానాలోని ఫరీదాబాద్ పరిసర ప్రాంతాల్లో ఖనిజ తవ్వకాలను 2002లోనూ, నాలుగు రాష్ట్రాల్లో తవ్వకాలను 2009లోనూ నిషేధిస్తూ సుప్రీంకోర్టు తీర్పులిచ్చినా అమలు చేసే బాధ్యతల నుంచి ప్రభుత్వాలు తప్పుకున్నాయి. పర్వతాల స్వరూపం మార్చకూడదన్న సుప్రీంకోర్టు తాజా ఆదేశాలు చుట్టూ మైనింగ్ జరుగుతుంటే ఎలా అమలవు తాయన్న ఆలోచన చేయడం లేదు. ఢిల్లీ నుంచి థార్ వరకూ ఎడారిగా మారుతుందని, భూగర్భ జలాలు అడుగంటతాయని, వాయు కాలుష్యంతో ఢిల్లీసహా ఆయా రాష్ట్రాల నుంచి వలస పోవాల్సిన దుస్థితి ఏర్పడుతుందంటున్న పర్యావరణవేత్తల హెచ్చరికలు పాలకుల చెవికెక్కడం లేదు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జూన్ 5న 'ఆరావళి గ్రీన్‌వాల్ ప్రాజెక్టు'ను ప్రారంభించిన ప్రధాని ఢిల్లీ నుంచి గుజరాత్ వరకూ అడవులు పెంచడమే లక్ష్యమన్నారు. వేలాది ఏళ్ళుగా పర్యావరణానికి పెట్టని కోటగా ఉన్న ఆరావళిని కాపాడుకోవడం, భవిష్యత్ తరాలకు భద్రంగా అప్పగించడం, 'సేవ్ ఆరావళి'కి మద్దతు పలకడం మనందరి బాధ్యత. మన రాష్ట్రంలోనూ లేటరైట్, బాక్సైట్ తదితర విలువైన ఖనిజాలను తవ్వి కార్పొరేట్లకు కట్టబెట్టేందుకు అత్యుత్సాహం చూపే పర్యావరణ వినాశక చర్యలకు అడ్డుకట్ట పడాలి. పర్యావరణ విధ్వంసం చేసే ఎలాంటి చర్యలనైనా ప్రజలు ప్రతిఘటించాలి. మనకెందుకులే అనుకుంటేరేపటి మనతరం అంతం కావడం ఖాయం.

# ఢిల్లీలో వాయు కాలుష్యం తీవ్రత

## శిలాజ ఇంధనాల వాడకం కూడా ఓ కారణం

## నేను మూడ్రోజుల్లోనే ఇన్‌ఫెక్షన్ బారిన పడ్డా -కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ వెల్లడి

న్యూఢిల్లీ,**డిసెంబర్24ప్రజావినికిడి:** దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం తీవ్రతపై కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరిఆందోళన వ్యక్తం చేశారు. ఇందుకు తన శాఖ కూడా ఒక కారణమనే విషయాన్ని అంగీకరిస్తున్నానని అన్నారు. బుధవారంనాడు ఢిల్లీలో మాజీ కేంద్ర సమాచార కమిషనర్ ఉదయ్ మాహూర్‌కర్ రాసిన పుస్తకావిష్కరణ కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ, భారతదేశం ఏటా రూ.22 లక్షల కోట్ల విలువైన శిలాజ ఇంధానాలను దిగుమతి చేసుకుంటోందని, ఇది కాలుష్యానికి ఒక కీలక కారణమవు తోందని అన్నారు. 'నేను ఇక్కడ రెండ్రోజులుగా ఉంటున్నాను. దీంతో ఇన్‌పెక్షన్ బారినపడ్డాను. ఢిల్లీ తీవ్ర కాలుష్యం గుప్పిట్లో ఉంది. నేను రవాణా శాఖ మంత్రిగా ఉన్నాను. రవాణా వల్లే 40 శాతం కాలుష్యం వస్తోంది. పెద్దఎత్తున శిలాజ ఇంధనం వాడకమే ఇందుకు కారణమవుతోంది. మనం ప్రత్యామ్నాయ పరిష్కారాలను అభివృద్ధి చేస్తున్నప్పటికీ వాటిని అందిపుచ్చుకునేందుకు ప్రజలు వెనకాడుతున్నారు' అని గడ్కరి అన్నారు. బయో ఇంధనాల వాడకం ద్వారా స్వయం సమృద్ధి భారత్ దిశగా మనం ముందుకు వెళ్లలేమా అని గడ్కరి ప్రశ్నించారు. తాను 100 శాతం



ఇథనాల్‌తో కారును వాడుతున్నానని, ఇది 60 శాతం ఎలక్ట్రిసిటీని జనరేట్ చేస్తోందని, పొల్యూషన్ అనేదే లేదని చెప్పారు. గతంలోనూ నితిన్ గడ్కరి ఢిల్లీలో గాలి నాణ్యత రోజురోజుకూ పడిపోతుండటంపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీ ఎప్పుడు వచ్చినా రెండు మూడు రోజులే ఉంటానని, ఎప్పుడెప్పుడు వెళ్లిపోదామా అని అనుకుంటానని చెప్పారు. నేను ఇక్కడ మూడు రోజులుగా ఉంటున్నాను. ఈ కాలుష్యం వల్ల నాకు అలర్జీ వచ్చింది. నేను రవాణా శాఖ మంత్రిగా ఉన్నాను. రవాణా వల్లే 40 శాతం కాలుష్యం వస్తోంది. శిలాజ ఇంధనాల వాడకాన్ని గణనీయంగా తగ్గించాల్సిన అవసరం ఉంది. శిలాజ ఇంధనాలు పరిమితంగా ఉన్నాయి. కానీ కాలుష్యం మాత్రం పెరిగిపోతోంది. మనం వాటి వాడకాన్ని తగ్గించలేమా..? కాలుష్యాన్ని తగ్గించే ఎలక్ట్రిక్ వాహనాలు, హైడ్రోజన్ ఆధారిత వాహనాలకు ప్రోత్సాహం లభించాలని గడ్కరీ వ్యాఖ్యలు చేశారు. భారతదేశం శిలాజ ఇంధనాలపై ఏటా దాదాపు రూ.22 లక్షల కోట్లు ఖర్చు చేస్తోంది.కేంద్ర మంత్రి ఇథనాల్ వాడకాన్ని ప్రోత్సహిస్తోన్న సంగతి తెలిసిందే. ప్రముఖ కార్ల తయారీ సంస్థ టయోటా తయారుచేసిన తొలి ఫ్లెక్స్‌ఫ్యూయల్ కారును ఇప్పటికే నితిన్ గడ్కరీ ఆవిష్కరించారు. పెట్రోల్, ఇథనాల్‌ను కలిపి వినియోగించడాన్నే ఫ్లెక్స్‌ఫ్యూయల్ అని పిలుస్తారు. ఇది కాలుష్యాన్ని, శిలాజ ఇంధనాలపై ఆధారపడటాన్ని తగ్గిస్తుందని మంత్రి పేర్కొన్నారు. దిల్లీ లో గాలి నాణ్యత రోజురోజుకూ పడిపోతోంది. మంగళవారం అతి తీవ్రస్థాయికి దిగజారింది. బుధవారం ఉదయం కాస్త మెరుగుపడింది. ఇదిలాఉంటే.. గతంలోనూ ఆయన దిల్లీ కాలుష్యం గురించి మాట్లాడారు. 'నేను రెండు లేదా మూడు రోజులు మాత్రమే దిల్లీలో ఉంటాను. ఇక్కడికి వచ్చినప్పుడు ఎప్పుడెప్పుడు వెళ్లిపోదామా అని ఆలోచిస్తుంటా. నేను ముందే రిటర్న్ టికెట్లను బుక్ చేసుకుంటా' అని వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే.

# సర్పంచ్‌లకు సిఎం రేవంత్ శుభవార్త

**పెద్ద పంచాయితీలకు పది, చిన్నవాటికి 5 లక్షల నజరానా**

**నేరుగా విడుదల చేస్తానని ప్రకటన**

**గ్రామాల అభివృద్ధికి నడుం బిగించాలని పిలుపు**

**గ్రామాల అభివృద్ధితోనే దేశాభివృద్ధి సాధ్యమని సూచన**

**కేంద్రం నుంచి మార్చిలోగా 3వేల కోట్లు వస్తాయని వెల్లడి**

**కొడంగల్‌లో సర్పంచ్‌ల సన్మాన కార్యాక్రమంలో రేవంత్ వెల్లడి**

మహబూబ్‌నగర్,**డిసెంబర్24ప్రజావినికిడి:** గ్రామాల అభివృద్ధికి కొత్త సర్పంచ్‌లు తమవంతుగా కృషి చేయాలని, వారికి ప్రభుత్వం తోడ్పాటుగా ఉంటుందని సిఎం రేంవత్ రెడ్డి అన్నారు. గ్రామాల అభివృద్ధి కోసం సర్పంచ్‌లకు నేరుగా నిధులు అందిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కొడంగల్ నియోజకవర్గం పరిధిలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన సీఎం.. సర్పంచ్‌లకు శుభవార్త చెప్పారు. గ్రామాల అభివృద్ధి కోసం సర్పంచ్‌లకు నేరుగా నిధులు అందిస్తామని చెప్పారు. పెద్ద గ్రామాలకు రూ. 10 లక్షలు, చిన్న గ్రామాలకు రూ. 5 లక్షలు చొప్పున ఇస్తామన్నారు. సర్పంచ్‌లకు స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ కింద నిధులు ఇస్తామని సీఎం తెలిపారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలకు సంబంధం లేకుండా నిధులు ఇస్తామని తెలిపారు. అలాగే గ్రామాల్లో అర్హులందరికీ



రేషన్ కార్డులు జారీ చేస్తాని సీఎం ప్రకటించారు. కేంద్రం నుంచి 3వేల కోట్లు రావాల్సి ఉందని, మార్చిలోగా వాటిని తెచ్చే బాధ్యత తనదని, వాటిని నేరుగా గ్రామాలకు అందచేస్తామని అన్నారు.

ఈ నిధులతో గ్రామాల్లో పనులు మొదలు పెట్టాలన్నారు. మీ సహకారం వల్లే నేను ఇంతటివాడిని అయ్యాను. 2009 నుంచి నన్ను మీ భుజాలపై మోశారు. కొడంగల్‌ను దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతా. గ్రామాలు బాగుంటేనే దేశం బాగుంటుంది. గ్రామాల్లో వివక్ష లేకుండా పరిపాలన సాగాలి. పార్టీలు.. పంతాలకు పోకుండా కలిసికట్టుగా పనిచేయాలి. గ్రామాల అభివృద్ధికి పాటుపడేలా సర్పంచ్‌లు ఉండాలి. ప్రజలకు ఉన్నతమైన, నాణ్యమైన సేవలు అందించాలి. పార్టీలకు అతీతంగా గ్రామాలు అభివృద్ధి కావాలని నూతన సర్పంచ్‌లకు సీఎం రేవంత్ సూచించారు. నూతన సంవత్సరంలో గ్రామాలకు ప్రత్యేక అభివృద్ధి నిధులు మంజూరు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. పంచాయతీలకు యథావిధిగా వచ్చే నిధులు కాకుండా చిన్న గ్రామాలకు రూ.5లక్షలు, పెద్ద గ్రామాలకు రూ.10లక్షలు చొప్పున ముఖ్యమంత్రి నిధి నుంచి ప్రత్యేక అభివృద్ధి నిధులు కేటాయిస్తామని ప్రకటించారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన మాట నిలబెట్టు కునేందుకు గ్రామాల్లో సదుపాయాల కోసం ప్రణాళికలు సిద్ధం చేయాలని సర్పంచ్‌లకు సూచించారు.

గ్రామాల్లో దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి ప్రత్యేక అభివృద్ధి నిధులు ఉపయోగించాలన్నారు. కొడంగల్ నియోజకవర్గాన్ని దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతాం. ప్రతి గ్రామం, తండాకు రోడ్లు పూర్తి చేస్తాం. గుడి, బడి, తాగునీరు, పేదలకు ఇళ్లు, రేషన్ కార్డులు అందిస్తాం. నిరుద్యోగుల కోసం ఇండస్ట్రియల్ పార్కును అభివృద్ధి చేస్తాం. నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు.. గ్రామాల్లో ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునేలా ప్రజా సేవ చేయాలి. దేశ పునాదులు గ్రామాల్లో ఉన్నాయని గాంధీజీ చెప్పారు. గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుంది. పేదలకు పథకాలు చేరినప్పుడే నిజమైన పాలన అందుబాటులోకి వస్తుంది. కొడంగల్‌ను ఆదర్శ నియోజకవర్గంగా నిలబెట్టిన నాయకులను అభినందిస్తున్నా. ఇక్కడి సమస్యల పరిష్కారానికి మా సోదరుడు తిరుపతిరెడ్డిని అందుబాటులో ఉంచా. ఎన్నికలు ముగిశాయి.. ఇక ఎలాంటి రాజకీయాలు లేవు. ఎన్నికల్లో పోటీ చేసినప్పుడే పార్టీలు, పంథాలు ఉండాలి. రాష్ట్రానికి నాయకత్వ వహిస్తున్న మనం అందరినీ కలుపుకొని పోదాం అని అన్నారు. నియోజకవర్గంలోని గ్రామాలు, తండాల్లో ఎలాంటి సమస్యలు ఉండకూడదని సీఎం అన్నారు. కార్యక్రమంలో మంత్రి వాకిటి శ్రీహరి, స్థానిక ఎమ్మెల్యేలు, అధికారులు పాల్గొన్నారు.

# హెచ్-1 వీసా ఫీజుపై కోర్టులో సవాల్

## దావాను తిరస్కరించిన ఫెడరల్ జడ్జ్

వాషింగ్టన్,**డిసెంబర్24ప్రజావినికిడి:** హెచ్–1బి వీసాలపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విధించిన లక్ష డాలర్ల భారీ ఫీజును సవాలు చేస్తూ యుఎస్ చాంబర్ ఆఫ్ కామర్స్ వేసిన దావాను ఫెడరల్ జడ్జి మంగళవారం తిరస్కరించారు. ఇది వలసల నియంత్రణపై అధ్యక్షుని విస్తృత అధికారాల పరిధి కిందకు వస్తుందని అన్నారు. ఈ రుసుము సమాఖ్య వలస చట్టానికి విరుద్ధంగా ఉందని, దీంతో పలు




కంపెనీలు, ఆస్పత్రులు, ఇతర యజమానులు ఉద్యోగాలను, ప్రజలకు అందించే సేవలను తగ్గించుకోవాల్సి వస్తుందన్న యుఎస్ చాంబర్ ఆఫ్ కామర్స్ వాదనలను వాషింగ్టన్ డిసిలోని యుఎస్ డిస్ట్రిక్ట్ జడ్జి బెరిల్ హోవెల్ తోసిపుచ్చారు.విధాన నిర్ణయం చట్టబద్ధతను అంచనా వేయడం మాత్రమే కోర్టు పరిధిలో ఉందని, దాని అర్హతను నిర్ణయించడం కాదని జడ్జిహోవెల్ పేర్కొన్నారు. విధాన నిర్ణయం నిర్దేశించిన ప్రకటనలో వ్యక్తీకరించబడిన చర్యలు చట్టం పరిమితులకు లోబడి ఉన్నంతవరకు వాటిని సమర్థించాల అని అన్నారు.హెచ్–1బి వీసాలతో అమెరికా కార్మికులును స్థానభ్రంశం చేస్తుందనే తన వాదనకు ట్రంప్ తగిన మద్దతు ఇచ్చారని జస్టిస్ హోవెల్ పేర్కొన్నారు. హెచ్–1బి వీసాల కోసం వేలాది మంది అమెరికన్లను తొలగించిన కంపెనీలను కూడా ఉదహరించారని అన్నారు. స్టిస్ హోవెల్‌ను అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా నియమించారు.చిన్న మరియు మధ్యతరహా వ్యాపారాలు ఈ రుసుమును భరించలేవని చాంబర్ ఆఫ్ ఎగ్జిక్యూటివ్ ఉపాధ్యక్షుడు, చీఫ్ కౌన్సిల్ డారిల్ జోసెఫర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కోర్టు నిర్ణయంతో తాము నిరాశ చెందామని అన్నారు. మరిన్ని చట్టపరమైన ఎంపికలను పరిశీలిస్తున్నామని అన్నారు.హెచ్1బి వీసా రుసుము పెంపుపై పలు కార్మికసంఘాలు, విద్యావేత్తలు, మతసంస్థలు కూడా కోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే.

# జగన్‌కు జ్వరం..కార్యక్రమాలు రద్దు

పులివెందుల**డిసెంబర్24ప్రజావినికిడి:.** వైసిపి అధినేత వైఎస్.జగన్ స్వల్ప అస్వస్థతకు గురయ్యారు. జ్వరంతో బాధపడుతున్న కారణంగా డాక్టర్ల సూచన మేరకు బుధవారం)కార్యక్రమాలను రద్దు చేసుకున్నారు. ఈ మేరకు వైసిపి ఎక్స్ వేదికగా ఈ ప్రకటనను విడుదల చేసింది. పులివెందుల పర్యటనలో భాగంగా వైఎస్ జగన్ ఇడుపులపాయలో ప్రార్థనల్లో పాల్గొనాల్సి ఉంది. అలాగే, మధ్యాహ్నం పులివెందుల క్యాంపు కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉండాల్సి ఉండగా, అనారోగ్యం కారణంగా ఈ కార్యక్రమాలు రద్దయ్యాయి. క్రిస్మస్ సందర్భంగా గురువారం పులివెందుల సీఎస్ఐ చర్చి క్రిస్టమస్ వేడుకల్లో వైఎస్ జగన్ పాల్గొనే అవకాశం ఉంది.

# ఎఐ సాయంతో హైటెక్ కాపీయంగ్

## ఎట్టకేలకు పట్టుబడ్డ ఇద్దరు యువకులు -ఆలస్యంగా వెలుగుచూసిన ఘటన

హైదరాబాద్,**డిసెంబర్24ప్రజావినికిడి:** : ఎఐ సాయంతో నకలు కొట్టబోయి దొరికిన ఓ యువకుడి వ్యవహారం ఆలస్యంగా వెలుగుచూసింది. గతంలో నేరుగా చిట్టీలతో కాపీ కొట్టేవారు. ఇప్పుడు ఎఐ వచ్చింది. ఈ ఎఐ టెక్నాలజీని వాడి పరీక్షల్లో కాపీ కొట్టేద్దామనుకున్న ఇద్దరు యువకులను అధికారులు గుర్తించారు. ఈ ఘటన గత ఆదివారం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో జరిగింది. గచ్చిబౌలిలోని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ నాన్–టీచింగ్




విభాగంలో జూనియర్ ఆఫీస్ అసిస్టెంట్ ఉద్యోగ నియామకాల కోసం ఇటీవల నోటిఫికేషన్ విడుదలయ్యింది. ఈ మేరకు ఈ నెల 21వ తేదీన ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు యూనివర్సిటీ క్యాంపస్‌లో రాత పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్షకు హర్యానాకి చెందిన అనిల్ (30) హాజరయ్యాడు. పరీక్ష రాస్తున్న సమయంలో అతని చెవిలో ఉన్న బ్లూటూత్ డివైస్ నుంచి పదేపదే బీప్ సౌండ్ రావడంతో ఇన్విజిలేటర్ కు అనుమానం వచ్చి వెంటనే ఆ యువకుడిని తనిఖీ చేశారు. ఆ సోదాలో అనిల్ షర్ట్‌కు అమర్చిన స్కానర్ డివైస్ బయటపడింది. అనిల్ క్వశ్చన్ పేపర్‌ను ఆ స్కానర్ ద్వారా స్కాన్ చేసి, బాత్‌రూంకు వెళ్లి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాయంతో సమాధానాలు తెలుసుకుని, చెవిలో ఉన్న బ్లూటూత్ ద్వారా వాటిని వింటూ జవాబులు రాస్తున్నట్లు అధికారులు గుర్తించారు. ఈ ఘటనతో అప్రమత్తమైన యూనివర్సిటీ అధికారులు పరీక్ష హాలులోని ఇతర అభ్యర్థులను కూడా నిశితంగా పరిశీలించారు. సోదాలు చేశారు. ఈ క్రమంలోనే హర్యానాకు చెందిన మరో యువకుడు సతీష్ కూడా ఇదే తరహాలో హైటెక్ పద్ధతిలో కాపీ చేస్తున్నట్లు గుర్తించారు. దీంతో ఇద్దరు యువకులను అదుపులోకి తీసుకున్న వర్సిటీ అధికారులు, వారిని గచ్చిబౌలి పోలీసులకు అప్పగించారు. హెచ్‌సీయూ రిజిస్ట్రార్ దేవేష్ నిగమ్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. నిందితులను అరెస్టు చేసిన పోలీసులు? అనంతరం రిమాండ్‌కు తరలించారు. ఈ ఘటనతో ఉద్యోగ పరీక్షల్లో హైటెక్ కాపీయింగ్ ముప్పు మరోసారి వెలుగుచూసింది. ఆధునిక సాంకేతికతను అక్రమ మార్గాల్లో వినియోగిస్తూ పరీక్షల విశ్వసనీయతను దెబ్బతీస్తున్న ఘటనలపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని విద్యా వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

# సెంచరీలతో దుమ్ముదులిపిన
# కోహ్లి, రోహిత్ శర్మ



## ప్రారంభమైన విజయ్ హజారే ట్రోఫీ
## పరుగుల వరద పారించిన దిగ్గజాలు

భారత దేశవాళీ వన్డే టోర్నమెంట్ విజయ్ హజారే ట్రోఫీ బుధవారం ఘనంగా ప్రారంభమైంది. తొలి రోజే టీమ్ ఇండియా దిగ్గజాలు విరాట్ కోహ్లి, రోహిత్ శర్మ తమ బ్యాట్‌లతో మైదానంలో పరుగుల వరద పారించారు. ఒకవైపు విరాట్ కోహ్లి అంతర్జాతీయ స్థాయి మైలురాయిని అధిగమించగా, మరోవైపు రోహిత్ శర్మ తన ట్రేడ్ మార్క్ ఇన్నింగ్స్‌తో అభిమానులను ఉర్రూతలూగించారు. ఢిల్లీ తరఫున బరిలోకి దిగిన విరాట్ కోహ్లి ఆంధ్రప్రదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో అద్భుత ప్రదర్శన చేశారు. ఈ మ్యాచ్‌లో కేవలం ఒక్క పరుగు తీయడం ద్వారా విరాట్ లిస్ట్-ఎ క్రికెట్‌లో 16,000 పరుగుల చారిత్రక రికార్డు మైలురాయిని చేరుకున్నారు. సచిన్ టెండూల్కర్ తర్వాత ఈ ఘనత సాధించిన రెండో భారతీయ బ్యాట్స్‌మన్‌గా విరాట్ కోహ్లి చరిత్ర సృష్టించారు. ప్రపంచవ్యాప్తంగా ఈ మైలురాయిని అందుకున్న 9వ ఆటగాడు కోహ్లి కావడం విశేషం. 299 పరుగుల లక్ష్యఛేదనలో కోహ్లి కేవలం 83 బంతుల్లోనే సెంచరీ పూర్తి చేశారు. 110 బంతుల్లో 131 పరుగులు చేసి వెనుదిరిగాడు కోహ్లి. ఈ మ్యాచ్‌లో ఢిల్లీ టీమ్ 4 వికెట్ల తేడాతో గెలుపొందింది.సిక్కింతో జరిగిన మ్యాచ్‌లో విధ్వంసకర ఇన్నింగ్స్ ఆడారు. కేవలం 61 బంతుల్లోనే సెంచరీ మార్కును అందుకున్న రోహిత్, మొత్తంగా 94 బంతుల్లో 155 పరుగులు (18 ఫోర్లు, 9 సిక్సర్లు) సాధించి ఔట్ అయ్యారు. 237 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని రోహిత్ తన ఒంటిచేత్తో ఛేదించి ముంబైకి ఘనవిజయాన్ని అందించారు. జైపూర్‌లో జరిగిన ఈ మ్యాచ్‌లో రోహిత్‌ను చూడటానికి వేలాదిగా అభిమానులు తరలివచ్చారు. ప్రపంచవ్యాప్తంగా ఈ మైలురాయిని అందుకున్న 9వ ఆటగాడు కోహ్లి కావడం విశేషం. 299 పరుగుల లక్ష్యఛేదనలో కోహ్లి కేవలం 83 బంతుల్లోనే సెంచరీ పూర్తి చేశారు. 110 బంతుల్లో 131 పరుగులు చేసి వెనుదిరిగాడు కోహ్లి. ఈ మ్యాచ్‌లో ఢిల్లీ టీమ్ 4 వికెట్ల తేడాతో గెలుపొందింది.మరోవైపు విజయ్ హజారే ట్రోఫీలో భాగంగా ముంబై జట్టు తరఫున ఆడుతున్న రోహిత్ శర్మ, సిక్కింతో జరిగిన మ్యాచ్‌లో విధ్వంసకర ఇన్నింగ్స్ ఆడారు. కేవలం 61 బంతుల్లోనే సెంచరీ మార్కును అందుకున్న రోహిత్, మొత్తంగా 94 బంతుల్లో 155 పరుగులు (18 ఫోర్లు, 9 సిక్సర్లు) సాధించి ఔట్ అయ్యారు. 237 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని రోహిత్ తన ఒంటిచేత్తో ఛేదించి ముంబైకి ఘనవిజయాన్ని అందించారు. జైపూర్‌లో జరిగిన ఈ మ్యాచ్‌లో రోహిత్‌ను చూడటానికి వేలాదిగా అభిమానులు తరలివచ్చారు. దేశీయ 50 ఓవర్ల టోర్నమెంట్లు (విజయ్ హజారే వంటివి), అంతర్జాతీయ వన్డేలు రెండింటినీ కలిపి 'లిస్ట్-ఎ' క్రికెట్‌గా పరిగణిస్తారు. ఇందులో అత్యధిక పరుగుల రికార్డు ఇంగ్లాండ్ దిగ్గజం గ్రాహం గూచ్ (22,000 పైచిలుకు) పేరిట ఉంది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి ఇద్దరు కలిసి తమ జట్ల కోసం ఇరువురు సెంచరీలతో ఆకట్టుకున్నారు. ఈ ఇద్దరు దిగ్గజాలు ఫామ్‌లోకి రావడం భారత క్రికెట్ అభిమానులకు పెద్ద పండగ లాంటి వార్త.

# ఇషాన్ కిషన్ కేవలం
# 33 బంతుల్లో సెంచరీ



విజయ్ హజారే ట్రోఫీలో బుధవారం 14 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ కేవలం 36 బంతుల్లో సెంచరీ చేసి కొత్త రికార్డు సృష్టించాడు, కానీ కొన్ని గంటల్లోనే జార?ండ్ కెప్టెన్ ఇషాన్ కిషన్ వైభవ్ రికార్డును బద్దలు కొట్టాడు. ఇషాన్ కిషన్ కేవలం 33 బంతుల్లో సెంచరీ చేసి తన అద్భుతమైన ఫామ్‌ను కొనసాగించాడు. ఇషాన్ అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియంలో సెంచరీ సాధించాడు. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, విజయ్ హజారేలో అత్యంత వేగవంతమైన సెంచరీ రికార్డు వీరిద్దరి పేరిట లేదు. బిహార్ కెప్టెన్ సకిబుల్ ఘనీ కేవలం 32 బంతుల్లో సెంచరీ సాధించాడు. విజయ్ హజారే ట్రోఫీలో అత్యంత వేగవంతమైన సెంచరీ రికార్డు సకిబుల్ ఘనీ పేరిట నమోదైంది. ఇషాన్ కిషన్ విధ్వంసకర ఇన్నింగ్స్ సోషల్ మీడియాలో బాగా చర్చనీయాంశమైంది. 27 ఏళ్ల ఇషాన్ కిషన్ కేవలం 39 బంతుల్లో 125 పరుగులతో అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. ఈ సమయంలో అతని బ్యాట్ నుంచి 7 ఫోర్లు, 14 సిక్సులు వచ్చాయి. కర్ణాటకపై ఇషాన్ స్ట్రైక్ రేట్ 300 కంటే ఎక్కువగా ఉంది. దీంతో అభిమానులు ఈ బ్యాట్స్‌మెన్‌ను 2026 టీ20 ప్రపంచ కప్ కోసం టీమ్ ఇండియాలో ఎంపిక చేయాలని సంతోషిస్తున్నారు. బిహార్ తరఫున వైభవ్ సూర్యవంశీ 84 బంతుల్లో 190 పరుగులు చేశాడు. అతని బ్యాట్ నుంచి 16 ఫోర్లు, 15 సిక్సులు వచ్చాయి. బిహార్ కెప్టెన్ సకిబుల్ ఘనీ 40 బంతుల్లో 128 పరుగులతో అజేయంగా నిలిచాడు. అతను 10 ఫోర్లు, 12 సిక్సులు కొట్టాడు. వీరిద్దరితో పాటు ఆయుష్ లోహరుకా 56 బంతుల్లో 116 పరుగులు చేశాడు. ఈ ముగ్గురి సెంచరీల సహాయంతో బీహార్ 50 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 574 పరుగుల భారీ స్కోరు సాధించింది. ఇటీవల సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీని గెలిపించిన ఇషాన్ కిషన్ విజయ్ హజారే ట్రోఫీలో మిడిల్ ఆర్డర్‌లో ఆడాడు. ఆరో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన ఇషాన్ కేవలం 39 బంతుల్లో 125 పరుగులు చేశాడు. ఇషాన్ అద్భుతమైన ఇన్నింగ్స్ సహాయంతో జార?ండ్ 50 ఓవర్లలో 412 పరుగుల భారీ స్కోరు సాధించింది.

# సందిగ్ధంలో పడిన
# యష్ దయాళ్ భవిష్యత్తు



ఐపీఎల్ 2025లో ఆర్‌సీబీ విజయంలో కీలక పాత్ర పోషించి, ఆ తర్వాత 2026 సీజన్ కోసం రూ. 11 కోట్లకు పైగా భారీ ధరతో రిటైన్ అయిన యష్ దయాళ్ ఇప్పుడు తీవ్రమైన చట్టపరమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నాడు. జైపూర్‌లోని ఒక మైనర్ బాలిక చేసిన ఫిర్యాదు మేరకు నమోదైన కేసులో, బెయిల్ కోసం యష్ చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయి. జైపూర్ పోక్సో కోర్టు అతని పిటిషన్‌ను కొట్టివేయడం ఇప్పుడు క్రికెట్ వర్గాల్లో సంచలనంగా మారింది. రాజస్థాన్‌కు చెందిన ఒక 17 ఏళ్ల బాలిక యష్ దయాళ్‌పై తీవ్ర ఆరోపణలు చేసింది. క్రికెట్ కెరీర్‌లో సహాయం చేస్తానని నమ్మించి, ఎమోషనల్‌గా బ్లాక్‌మెయిల్ చేస్తూ గత రెండేళ్లుగా తనపై లైంగిక దాడికి పాల్పడ్డాడని బాధితురాలు ఫిర్యాదులో పేర్కొంది. యష్ దయాళ్‌పై ఇది రెండో కేసు. ఇప్పటికే ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్‌లో ఒక మహిళను పెళ్లి పేరుతో మోసం చేశాడనే ఆరోపణలపై ఇందిరాపురం పోలీస్ స్టేషన్‌లో సెక్షన్ 69 కింద కేసు నమోదైంది. జైపూర్ కేసులో బాధితురాలు మైనర్ కావడంతో పోలీసులు అత్యంత కఠినమైన పోక్సో చట్టం కింద ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. జైపూర్ కోర్టులో విచారణ సందర్భంగా యష్ దయాళ్ తరపు న్యాయవాదులు.. ఇది తప్పుడు కేసు అని, కక్షపూరితంగానే పెట్టారని వాదించారు. అయితే, ప్రాథమిక ఆధారాలను పరిశీలించిన ధర్మాసనం, బాధితురాలు మైనర్ కావడంతో ఈ కేసు తీవ్రతను పరిగణనలోకి తీసుకుని బెయిల్ ఇవ్వడానికి నిరాకరించింది. అంతకుముందు రాజస్థాన్ హైకోర్టు కూడా అతనికి స్టే ఇవ్వడానికి నిరాకరించిన సంగతి తెలిసిందే.యష్ దయాళ్‌పై ఇన్ని ఆరోపణలు ఉన్నప్పటికీ, ఆర్‌సీబీ యాజమాన్యం అతన్ని రిటైన్ చేసుకోవడంపై సోషల్ మీడియాలో భారీ ఎత్తున విమర్శలు వస్తున్నాయి. తీవ్రమైన నేరారోపణలు ఎదుర్కొంటున్న ఆటగాడిని జట్టులో ఉంచుకోవడంపై అభిమానులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఒకవేళ పోలీసులు అరెస్ట్ చేస్తే లేదా విచారణ వేగవంతమైతే, ఐపీఎల్ 2026 నుంచి యష్ దయాళ్‌ను తప్పించే అవకాశం ఉంది. ఇప్పటికే యూపీ టీ20 లీగ్ నుంచి అతన్ని నిషేధించినట్లు వార్తలు వచ్చాయి. మైదానంలో వికెట్లు పడగొట్టి హీరోగా మారిన యష్ దయాళ్, ఇప్పుడు కోర్టు మెట్లు ఎక్కాల్సిన పరిస్థితి వచ్చింది. చట్టం తన పని తాను చేసుకుపోతుందని కోర్టులు స్పష్టం చేస్తున్న వేళ, ఈ యువ క్రికెటర్ భవిష్యత్తు ఇప్పుడు సందిగ్ధంలో పడింది. దీనిపై ఆర్‌సీబీ ఫ్రాంచైజీ అధికారికంగా ఎలా స్పందిస్తుందో వేచి చూడాలి.

# 36 బంతుల్లో సెంచరీ..
# 54 బంతుల్లో 150..

## • విజయ్ హజారే ట్రోఫీలో
## వైభవ్ సూర్యవంశీ బీభత్సం



బీహార్ సంచలనం 14 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ దేశవాళీ క్రికెట్‌లో మరోసారి చరిత్ర సృష్టించాడు. విజయ్ హజారే ట్రోఫీ 2025-26లో భాగంగా అరుణాచల్ ప్రదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో వైభవ్ ఆకాశమే హద్దుగా చెలరేగిపోయాడు. ఈ క్రమంలో దక్షిణాఫ్రికా దిగ్గజం ఏబీ డివిలియర్స్ పేరిట ఉన్న వరల్డ్ రికార్డును కేవలం 10 బంతుల తేడాతో బద్దలు కొట్టాడు. రాంచీలోని జేఎస్‌సీఏ ఓవల్ మైదానంలో అరుణాచల్ ప్రదేశ్‌పై వైభవ్ సూర్యవంశీ విధ్వంసం సృష్టించాడు. కేవలం 84 బంతుల్లో 190 పరుగులు చేసి అవుట్ అయ్యాడు. ఈ మెరుపు ఇన్నింగ్స్‌లో 16 ఫోర్లు, 15 భారీ సిక్సర్లు ఉన్నాయి. 226 స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేసిన వైభవ్, కేవలం 36 బంతుల్లోనే తన సెంచరీ పూర్తి చేశాడు. ఇది విజయ్ హజారే ట్రోఫీ చరిత్రలో రెండో వేగవంతమైన సెంచరీగా రికార్డులకు ఎక్కింది. కొద్దిలో డబుల్ సెంచరీ మిస్ అయినప్పటికీ, అతను సృష్టించిన ప్రభంజనం మాత్రం మామూలుగా లేదు. లిస్ట్-ఏ క్రికెట్‌లో అతివేగంగా 150 పరుగుల మార్కును అందుకున్న ఆటగాడిగా వైభవ్ సూర్యవంశీ ఇప్పుడు చరిత్ర సృష్టించాడు. గతంలో ఈ రికార్డు ఏబీ డివిలియర్స్ పేరిట ఉండేది. డివిలియర్స్ 2015 ప్రపంచకప్‌లో వెస్టిండీస్‌పై 64 బంతుల్లో 150 పరుగులు పూర్తి చేశాడు. అయితే, వైభవ్ కేవలం 54 బంతుల్లోనే 150 పరుగుల మైలురాయిని చేరుకుని, డివిలియర్స్ కంటే 10 బంతులు తక్కువ ఆడి ఈ వరల్డ్ రికార్డును తన సొంతం చేసుకున్నాడు. కేవలం 14 ఏళ్ల 272 రోజుల వయసులోనే లిస్ట్-ఏ క్రికెట్‌లో సెంచరీ సాధించిన అతి పిన్న వయస్కుడైన ఆటగాడిగా వైభవ్ ప్రపంచ రికార్డు సృష్టించాడు. ఇప్పటి వరకు ఏ ప్రొఫెషనల్ వన్డే టోర్నీలోనూ ఇంత చిన్న వయసులో ఎవరూ సెంచరీ చేయలేదు. ఇటీవలే ఐపీఎల్ వేలంలో రాజస్థాన్ రాయల్స్ జట్టు ఇతడిని భారీ ధరకు కొనుగోలు చేయగా, ఈ ఇన్నింగ్స్‌తో తానెందుకు స్పెషలో వైభవ్ మరోసారి నిరూపించుకున్నాడు. అండర్-19 ఆసియా కప్ ఓటమి బాధ నుంచి త్వరగానే కోలుకుని, సీనియర్ స్థాయిలో ఈ అద్భుత ప్రదర్శన చేయడం విశేషం.

# నా ఫేవరేట్ హీరోయిన్ కాజల్

## టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ నితీష్ కుమార్ రెడ్డి



టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్, తెలుగు తేజం నితీష్ కుమార్ రెడ్డి తన ఫేవరేట్ హీరోయిన్ కాజల్ అగర్వాల్ అని తెలిపాడు. తాజాగా పాన్ ఇండియా మూవీ ఛాంపియన్ ప్రమోషన్ కార్యక్రమంలో పాల్గొన్న నితీష్ కుమార్ రెడ్డి.. ఈ విషయాన్ని వెల్లడించాడు. ఛాంపియన్ హీరో రోషన్‌తో నితీష్ కుమార్ రెడ్డి సరదాగా చిట్ చాట్ చేశాడు. ఈ మూవీకి సంబంధించిన విషయాలతో పాటు వ్యక్తిగత ఇష్టాల గురించి మాట్లాడుకున్నారు. క్రిస్మస్ సందర్భంగా ఛాంపియన్ రిలీజ్ అవుతుందని రోషన్ చెప్పగా.. తప్పకుండా చూస్తానని నితీష్ తెలిపాడు. ఈ ఇద్దరు స్నేహితుల్లా చాలా సరదాగా చిట్ చాట్ చేశారు.రోషన్ అనస్వర రాజన్ జంటగా ప్రదీప్ అద్వైతం రూపొందించిన పీరియాడిక్ స్పోర్ట్స్ డ్రామా 'ఛాంపియన్'. జీ స్టూడియోస్ సమర్పణలో స్వప్న సినిమాస్, ఆనంది ఆర్ట్ క్రియేషన్స్ కాన్సెప్ట్ ఫిల్మ్స్ సంస్థలు నిర్మించాయి. ఇప్పటికీ ఈ మూవీ టీజర్, ట్రైలర్, సాంగ్స్‌కు ప్రేక్షకుల నుంచి మంచి రెస్పాన్స్ లభించింది.విజయ్ హజారే ట్రోఫీలో ఆంధ్ర జట్టుకు కెప్టెన్‌గా నితీష్ కుమార్ రెడ్డి వ్యవహరిస్తున్నాడు. బెంగళూరు వేదికగా ఢిల్లీతో ఆంధ్ర టీమ్ తొలి మ్యాచ్ ఆడుతుంది. ఢిల్లీ తరఫున కోహ్లీతో పాటు రిషభ్ పంత్ బరిలోకి దిగాడు.

# సూర్యకుమార్ వల్లే శుభ్‌మన్ గిల్‌పై వేటు

## • మాజీ క్రికెటర్ రాబిన్ ఊతప్ప విమర్శ



టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ కారణంగానే శుభ్‌మన్ గిల్‌పై వేటు పడిందని మాజీ క్రికెటర్ రాబిన్ ఊతప్ప అన్నాడు. ఇద్దరూ ఫామ్‌లో లేని ఆటగాళ్లను కొనసాగించడం జట్టుకు శ్రేయాస్కరం కాదనే భారత సెలెక్టర్లు ఈ నిర్ణయం తీసుకున్నారని అభిప్రాయపడ్డాడు. ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 బరిలోకి దిగే భారత జట్టును ఇటీవల బీసీసీఐ ప్రకటించిన సంగతి తెలిసిందే.రెగ్యులర్ టీ20 టీమ్‌లో రెండు మార్పులు చేసిన సెలెక్టర్లు.. మిగతా జట్టును కొనసాగించారు. పేలవ ఫామ్‌తో ఇబ్బంది పడిన వైస్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌ను తప్పించి ఇషాన్ కిషన్‌ను బ్యాకప్ వికెట్ కీపర్ కమ్ ఓపెనర్‌గా ఎంపిక చేశారు. జితేశ్ శర్మను తప్పించి రింకూ సింగ్‌ను తీసుకున్నారు. అక్షర్ పటేల్‌కు తిరిగి వైస్ కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించారు. తాజాగా ఈ టీమ్ గురించి మాట్లాడిన రాబిన్ ఊతప్ప.. సూర్య వల్లే గిల్‌పై పక్కనపెట్టాల్సి వచ్చిందన్నాడు. 'ప్రపంచకప్ నేపథ్యంలో జట్టులో ఫామ్‌లో లేని ఒక్క ఆటగాడిని మాత్రమే కొనసాగించవచ్చు. అంతకంటే ఎక్కువ మందిని తీసుకుంటే జట్టుకు ఇబ్బందులు ఎదురవుతాయి. సూర్యకుమార్ యాదవ్ ఈ మధ్య అంతగా పరుగులు చేయడం లేదు. అందుకే శుభ్‌మన్ గిల్ జట్టులో చోటు దక్కలేదని నా అభిప్రాయం. సూర్య ఫామ్‌లో లేడని నేను చెప్పలేను. కానీ అతను పరుగులు చేయడం లేదు. శుభ్‌మన్ గిల్ మాత్రం ఫామ్‌లో లేడు. అతను పరుగులు చేయడానికి ఇబ్బంది పడుతున్నాడు. శుభ్‌మన్ గిల్ కాస్త గందరగోళంగా కనిపిస్తున్నాడు. సౌతాఫ్రికాతో సిరీస్‌లో లుంగి ఎంగిడి అద్భుతంగా బౌలింగ్ చేశాడు. అతను శుభ్‌మన్ గిల్‌ను తన బంతులతో ఇబ్బంది పెట్టాడు.

# నేటివిటీకి దగ్గరగా దండోరా కథ

## నేడు విడుదల కానున్న చిత్రం



శివాజీ, నవదీప్, బిందు మాధవి, రాహుల్ రామకృష్ణ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'దండోరా' మురళీకాంత్ దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమా 25న గురువారం ప్రేక్షకుల ముందుకురానుంది. తాజాగా ఈ మూవీ సెన్సార్ పూర్తి చేసుకుంది. 2.16 గంటల నిడివితో 'దండోరా' ప్రేక్షకుల ముందుకు రానుంది. దీనికి యూ/ఏ సర్టిఫికెట్ జారీ చేసిన సెన్సార్ బోర్డు చిత్ర బృందానికి 15 మార్పులు సూచించింది. ఇందులో వాడిన కొన్ని అసభ్య పదాలను కచ్చితంగా తొలగించాలని ఆదేశించింది. అలాగే సినిమా ప్రారంభంలో వాయిస్ ఓవర్‌తో ఇందులోని పాత్రలు కల్పితమని పేర్కొంటూ గమనిక ఇవ్వాలని సూచించింది. కొన్ని సన్నివేశాలను బ్లర్ చేయాలని ఆదేశించింది. విడుదల నేపథ్యంలో తాజాగా దర్శకుడు ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. మలయాళంలో ఎక్కువ కాన్సెప్ట్ బేస్డ్ సినిమాలొస్తుంటాయి. అలా మన దగ్గర ఎందుకు రావనే ఆలోచనల్లో నుంచి ఈ కథ రాసుకున్నట్లు తెలిపారు. 'అందరూ టీజర్, పాటలు చూసి దీన్ని 'బలగం'తో పోలుస్తున్నారు. నిజానికి దానికి, దీనికి ఏ పోలిక లేదు. వ్యక్తి చనిపోయిన తర్వాత నుంచి ఆ శవాన్ని ఖననం చేసేవరకు ఈ కథ ఉంటుంది. ఆ శవాన్ని పూడ్చనీయకుండా ఓ ఊరి వాళ్లు ఎందుకు అడ్డుకున్నారు? అసలు ఆ ఊరి సమస్య ఏంటి? దానికి పరిష్కారం దొరికిందా? లేదా? అనే అంశాలతో దీన్ని రూపొందించాం' అని చెప్పారు.

# ఆఖరికి సావే సచ్చిపోయింది

## మైసా ఫస్ట్ గ్లింప్స్ విడుదల




నాయికా ప్రధానమైన కథలకు కేరాఫ్‌గా మారిపోతున్నారు రష్మిక. 'ది గర్ల్‌ఫ్రెండ్' తర్వాత ఆమె ప్రధాన పాత్రధారిగా తెరకెక్కుతున్న మరో చిత్రం 'మైసా'. రవీంద్ర పుల్లె దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. తాజాగా ఈ సినిమా ఫస్ట్ గ్లింప్స్‌ను విడుదల చేశారు . బ్యాక్‌గ్రౌండ్‌లో డైలాగులతో రష్మిక పాత్రను పరిచయం చేశారు. 'నా బిడ్డ ఊపిరి మోయలేక అగ్గే బూడిదైంది. నా బిడ్డను సంపలేక.. ఆఖరికి సావే సచ్చిపోయింది' అనే డైలాగులు ఆసక్తి కలిగిస్తున్నాయి. ప్రతీకారం తీర్చుకునే 'మైసా' పాత్రలో రష్మిక నటిస్తున్నట్లు గ్లింప్స్ ఆధారంగా తెలుస్తోంది. 'ది గర్ల్ ఫ్రెండ్' చిత్రంలో అమాయకమైన యువతిగా ఆకట్టుకున్న నేషనల్ క్రష్ రష్మిక మందన్న, ఇప్పుడు తన నెక్ట్స్ మూవీ 'మైసా' కోసం వెరైటీ అవతారంలో ప్రేక్షకుల ముందుకు వచ్చింది.తాజాగా విడుదలైన యాక్షన్ గ్లింప్స్ సోషల్ మీడియాలో సంచలనం సృష్టిస్తోంది. ఈ గ్లింప్స్‌లో రష్మిక కనిపించిన విధానం ఆమె కెరీర్‌లోనే తొలిసారి అని చెప్పాలి. ఒళ్లంతా రక్తం, తెగిపోయిన చేతి బేడీలు, చేతిలో గన్, కళ్లలో రగిలే కోపం? ఒక గిరిజన తిరుగుబాటు యువతిగా ఆమె ప్రెజెన్స్ ప్రేక్షకులను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఇప్పటివరకు రొమాంటిక్, ఫీల్ గుడ్, కమర్షియల్ పాత్రలతో అభిమానులను మెప్పించిన రష్మిక, ఈసారి పూర్తిగా రెబల్ యాక్షన్ మోడ్‌లోకి మారిపోయింది. గ్లింప్స్‌లో వినిపించే వాయిస్ ఓవర్ పాత్రలోని గాంభీర్యాన్ని మరింత పెంచగా, సంగీత దర్శకుడు జేక్స్ బిజోయ్ అందించిన పవర్‌ఫుల్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ యాక్షన్ సీక్వెన్స్‌లకు ప్రాణం పోసింది. ప్రతి ఫ్రేమ్‌లో ఇంటెన్సిటీ కనిపిస్తూ, 'మైసా' ఓ సాధారణ యాక్షన్ సినిమా కాదని ఈ గ్లింప్స్ స్పష్టంగా చెబుతోంది. 'మైసా' అంటే 'అమ్మ' అని అర్థం. గోండు గిరిజన తెగల నేపథ్యంతో తెరకెక్కుతున్న ఈ సినిమా, అన్యాయానికి ఎదురు నిలిచే ఓ సహజ నాయకురాలి కథగా ఉండనున్నట్లు తెలుస్తోంది. స్వేచ్ఛ, పోరాటం, భావోద్వేగాల మేళవింపుతో ఈ చిత్రాన్ని ఓ పవర్‌ఫుల్ యాక్షన్ డ్రామాగా మలుస్తున్నారు. రష్మికతో పాటు, 'పుష్ప 2'లో విలన్ పాత్రతో మెప్పించిన తారక్ పొన్నప్ప కీలక పాత్రలో నటిస్తున్నారు. ప్రస్తుతం సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతుండగా, పలు భాషల్లో పాన్ ఇండియా స్థాయిలో విడుదల చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. తాజాగా విడుదలైన యాక్షన్ గ్లింప్స్‌తోనే 'మైసా'పై అంచనాలు భారీగా పెరిగాయి. రష్మిక కెరీర్‌లోనే అత్యంత ఫెరోషియస్, ఇంటెన్స్ పాత్రగా ఇది నిలవనుందని సినీ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

# ఢిల్లీలో మెగా హంగామా..

# 'పెద్ది' షూటింగ్ లో రామ్ చరణ్!



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ ప్రస్తుతం తన తాజా చిత్రం 'పెద్ది' షూటింగ్‌లో ఫుల్ బిజీగా ఉన్నారు. బుచ్చిబాబు సానా దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాను టాలీవుడ్ బడా నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తుండగా మూవీపై మొదటి నుంచే భారీ అంచనాలు ఉన్నాయి. ఇప్పటికే విడుదలైన టీజర్, పాటలు ప్రేక్షకుల్లో విపరీతమైన హైప్‌ను క్రియేట్ చేశాయి. ముఖ్యంగా టీజర్‌లోని క్రికెట్ షాట్, 'చికిరి చికిరి' పాటలోని స్టెప్పులు జనాలను బాగా ఆకట్టుకున్నాయి.బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రంలో కన్నడ స్టార్ శివరాజ్ కుమార్‌తో పాటు పలువురు బాలీవుడ్ నటీనటులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. వచ్చే ఏడాది మార్చి 27న చెర్రీ బర్త్‌డే కానుకగా సినిమా విడుదలకు సిద్ధమవుతుండటంతో, చిత్ర యూనిట్ షూటింగ్‌ను వేగంగా పూర్తి చేసే పనిలో ఉంది. ప్రస్తుతం 'పెద్ది' షూటింగ్ ఢిల్లీలో జరుగుతోంది.ఈ షెడ్యూల్ కోసం చిత్రబృందం రాజధానిలో భారీ స్థాయిలో ఏర్పాట్లు చేసింది. అరుణ్ జైట్లీ క్రికెట్ స్టేడియం, ఏపీ భవన్, పార్లమెంట్ పరిసరాలు, ఇండియా గేట్ వంటి ప్రముఖ ప్రదేశాల్లో కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. అంతేగాక ప్రైమ్ మినిస్టర్ మ్యూజియం అండ్ లైబ్రరీతో పాటు ప్రధాని కార్యాలయ పరిధిలోనూ షూటింగ్ జరుగనుందన్న సమాచారం సినిమాపై ఆసక్తిని మరింత పెంచింది.ఈ నేపథ్యంలో రామ్ చరణ్ ప్రైమ్ మినిస్టర్ మ్యూజియం, లైబ్రరీని సందర్శించి అధికారులతో భేటీ అయిన ఫొటోలు నెట్టింట వైరల్‌గా మారాయి. 'ఆర్ఆర్ఆర్' తర్వాత ఉత్తరాదిలో చరణ్‌కు ఏర్పడిన భారీ ఫ్యాన్ ఫాలోయింగ్ ఇప్పుడు ఢిల్లీలో స్పష్టంగా కనిపిస్తోంది. షూటింగ్ ప్రాంతాలకు అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివస్తుండగా, అక్కడి పోలీస్ సిబ్బంది కూడా చరణ్‌తో ఫొటోలు దిగేందుకు ఆసక్తి చూపించడం విశేషం.ఢిల్లీలోని ప్రతిష్ఠాత్మక లొకేషన్లలో షూటింగ్ జరగడం చూస్తే, దర్శకుడు బుచ్చిబాబు సానా ఈ సినిమాను ఎంతో ప్రత్యేకంగా రూపొందిస్తున్నారని అభిమానులు భావిస్తున్నారు. మొత్తంగా 'పెద్ది' రామ్ చరణ్ కెరీర్‌లో మరో మైలురాయిగా నిలవనుందన్న అంచనాలు రోజురోజుకు పెరుగుతున్నాయి.






# ప్రభాస్ 'రాజాసాబ్' సెన్సార్ పూర్తి..

# 3 గంటలకు పైగా రన్ టైం

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటించిన 'ది రాజా సాబ్' సినిమా సంక్రాంతి కానుకగా జనవరి 9న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. మారుతి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ హార్రర్ కామెడీ మూవీ తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో ఒకేసారి విడుదల కాబోతోంది. ఈ చిత్రంలో నిధి అగర్వాల్, మాళవికా మోహనన్, రిద్ధికుమార్ హీరోయిన్లుగా నటించారు.సినిమా ట్రైలర్, పాటలు ఇప్పటికే విడుదలై మంచి రెస్పాన్స్ తెచ్చుకున్నాయి. ఈ నేపథ్యంలో చిత్ర యూనిట్ డిసెంబర్ 27న హైదరాబాద్‌లో భారీ ప్రీ-రిలీజ్ ఈవెంట్ నిర్వహించడానికి సన్నాహాలు చేస్తోంది. ఈ సినిమాకు సెన్సార్ పూర్తయింది. సెన్సార్ బోర్డు ఈ చిత్రానికి ఖ/యూ సర్టిఫికెట్ ఇచ్చింది. మరోవైపు, ఈ సినిమా రన్ టైమ్ ఆసక్తిని రేకెత్తిస్తోంది. మొత్తం రన్ టైం 183 నిమిషాలు (3 గంటల 3 నిమిషాలు)గా ఉంది. ఇన్ని గంటల పాటు ప్రేక్షకులను దర్శకుడు మారుతి థియేటర్ లో కూర్చోబెట్టగలరా అనేది ఆసక్తికరంగా మారింది. చాలా కాలం తర్వాత ప్రభాస్ నుండి వస్తున్న వింటేజ్ స్టైల్ మూవీ కావడంతో, ఫ్యాన్స్ సినిమా కోసం ఉత్కంఠతో ఎదురుచూస్తున్నారు.

# అఖండ-2 మేకింగ్ వీడియో విడుదల




బాలకృష్ణ కథానాయకుడిగా బోయపాటి శ్రీను దర్శకత్వంలో వచ్చిన చిత్రం 'అఖండ 2' ఈ సినిమాలోని కొన్ని పవర్‌ఫుల్ సన్నివేశాలను జార్జియాలో రూపొందించారు. తాజాగా ఆ యాక్షన్ సన్నివేశాలకు సంబంధించి మేకింగ్ వీడియోను చిత్రబృందం విడుదల చేసింది. ప్రస్తుతం ఈ సినిమా థియేటర్‌లో విజయవంతంగా ప్రదర్శితమవుతోంది. 'అఖండ 2: తాండవం' భారీ అంచనాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అయితే తొలి ఆట నుంచే మిక్స్‌డ్ టాక్‌ను ఎదుర్కొన్న ఈ సినిమా, ఆ తర్వాత నెగటివ్ జోన్‌లోకి వెళ్లడంతో బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో ప్రభావం చూపలేకపోయింది. తొలి వారంలోనే తీవ్ర తడబాటుకు గురైన ఈ చిత్రం, చివరకు డిజాస్టర్ దిశగా అడుగులు వేస్తోందని ట్రేడ్ వర్గాలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నాయి. 'అఖండ' సినిమా ఘన విజయం సాధించడంతో, దానికి సీక్వెల్‌గా వచ్చిన 'అఖండ 2'పై అంచనాలు ఆకాశాన్ని తాకాయి. దాంతో ఈ సినిమా థియేట్రికల్ బిజినెస్ కూడా భారీగా జరిగింది.తెలుగు రాష్ట్రాలు, కర్ణాటక, తమిళనాడు, మలయాళం, హిందీ భాషలు, ఓవర్సీస్ మార్కెట్ కలిపి రూ.103 కోట్ల ప్రీ రిలీజ్ బిజినెస్ నమోదైంది. ప్రస్తుత పరిస్థితుల్లో సినిమా భారీ నష్టాలతో ముగిసే అవకాశం ఉందని అంచనా. 'అఖండ 2' బాక్సాఫీస్ పరంగా నిరాశపరిచినా, నందమూరి బాలకృష్ణ తన 50 ఏళ్ల సినీ కెరీర్‌లో తొలిసారి 100 కోట్ల గ్రాస్ మైలురాయిని అధిగమించారు. డిజాస్టర్ టాక్ వచ్చిన సినిమాతో కూడా ఈ స్థాయి వసూళ్లు సాధించడం విశేషమని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. తాజాగా సినిమాపై మరింత ఆసక్తి పెంచేందుకు మేకర్స్ అఖండ 2 మేకింగ్ వీడియో విడుదల చేశారు. ఇందులో బాలయ్య యాక్షన్ సీన్స్, బోయపాటి డైరెక్షన్, లొకేషన్ ఇవన్నీ కూడా ప్రేక్షకులని ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. ఇందులోని పవర్ ఫుల్ యాక్షన్ సీన్స్‌ని జార్జియాలో రూపొందింగా, ఇవి అలరిస్తున్నాయి.

# అనుమానాలపై క్లారిటీ ఇచ్చిన కియారా..



ప్రముఖ బాలీవుడ్ బ్యూటీ కియారా అద్వానీ వరుస సినిమాలతో ప్రేక్షకులను అలరిస్తోంది. ఈమధ్య పండంటి బిడ్డకు జన్మనిచ్చిన ఈమె ఇప్పుడిప్పుడే బయటకు వస్తూ.. పలు మీడియా ఇంటర్వ్యూలలో పాల్గొంటూ.. పలు విషయాలను అభిమానులతో పంచుకుంటోంది. ఈ క్రమంలోనే గత కొన్ని రోజులుగా ఈమె ప్రెగ్నెన్సీపై వస్తున్న వార్తలకు.. పెరిగిపోతున్న అనుమానాలకు తాజాగా స్పందించి క్లారిటీ ఇచ్చింది కియారా అద్వానీ. ఈ ఏడాది తెలుగులో రామ్ చరణ్ హీరోగా నటించిన గేమ్ చేంజర్ సినిమాలో నటించింది. ఈ సినిమా డిజాస్టర్ గా నిలిచింది. ఇక బాలీవుడ్లో హృతిక్ రోషన్ హీరోగా నటించిన వార్ 2 సినిమాలో హీరోయిన్ గా నటించింది. ఈ సినిమా కూడా పెద్దగా విజయాన్ని అందించలేదు.. ఇక ఇందులో టాలీవుడ్ స్టార్ హీరో ఎన్టీఆర్ కూడా కీలకపాత్ర పోషించిన విషయం తెలిసిందే. ఇకపోతే ఈ సినిమాలో ఈమె బికినీ ధరించింది. అదే సమయంలో ప్రెగ్నెంట్ కూడా.. దీంతో ఈమె బికినీ సన్నివేశాల కోసం ఏఐ ఉపయోగించారంటూ కొంతమంది కామెంట్లు చేశారు. దీనిపై కూడా ఆమె స్పందించింది. అసలు విషయంలోకి వెళ్తే తాజాగా ఒక మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో కియారా అద్వానీ మాట్లాడుతూ.. "నేను ఎప్పుడు గర్భం దాల్చాను? ఎలా షూటింగ్స్ మేనేజ్ చేశాను? అని చాలామంది అనుమానపడ్డారు. భయపడకు అంటూ నా కడుపులో ఉన్న బిడ్డకు భరోసా ఇచ్చేదాన్ని.. అటు గర్భం దాల్చినపుడు ఏడు నెలల వరకు షూటింగ్స్ లో పాల్గొన్నాను. అలా పాల్గొన్న ప్రతిసారి చిత్ర బృందం నాకు ఎంతో సహాయపడింది" అంటూ తెలిపింది. అలాగే వార్ 2లో బికినీ సన్నివేశంపై వస్తున్న వార్తల గురించి మాట్లాడుతూ.. "దీనిని చాలామంది ఏఐ అనుకున్నారు. కానీ బికినీ ఫిజిక్ కోసం కఠోరమైన క్రమశిక్షణ కూడా పాటించాను.."అంటూ తెలిపింది. మొత్తానికైతే ఇన్ని రోజులు తన గర్భం గురించి వస్తున్న వార్తలకు క్లారిటీ ఇచ్చింది

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor :